

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# వార్త




## మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

- మత్స్యకారుల సేవలో కార్యక్రమంలో వేట నిషేధ భృతి విడుదల చేసిన సీఎం

- 1,30,796 కుటుంబాలకు రూ.260 కోట్ల పంపిణీ



**నెల్లూరు, మే 19, ప్రభాతవార్త-వైద్యం** శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి మండలం తుమ్మలపెంటలో మంగళ వారం నిర్వహించిన మత్స్యకారుల సేవలో కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1,30,796 మత్స్యకార కుటుంబాలకు వేట నిషేధ భృతిగా రూ.20వేల చొప్పున ఆర్థిక సాయం విడుదల చేశారు. దాదాపు రూ.260 కోట్లను నేరుగా మత్స్యకారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. మండుటెండలను సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కష్టపడుతున్నారని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మత్స్యకారుల సేవా కార్యక్రమాన్ని 2014లోనే సీఎం ప్రారంభించారని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో రూ.10వేలుగా ఉన్న వేట నిషేధ భృతిని ప్రస్తుతం రూ.20వేలుగా పెంచి అందించడం కూటమి ప్రభుత్వ సంక్షేమ దృక్పథానికి నిదర్శనమన్నారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ ఇచ్చిన మాటను నిలబెట్టుకుని మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. గత ఏడాది సుమారు 1.21 లక్షల మందికి భృతి అందించగా, ఈ ఏడాది 1.30లక్షల మందికి లబ్దిచేకూర్చడం ప్రభుత్వం సంక్షేమంపై ఉన్న నిబద్ధతను స్పష్టం చేస్తోందన్నారు. ప్రజలు అపోహలు పక్కన పెట్టి సీఎం చంద్రబాబునాయుడు చెప్పింది చేసి చూపించే నాయకుడని గుర్తించాలన్నారు. సూపర్ సిక్స్ హామీలు ఎంత విజయవంతంగా అమలవుతున్నాయో ప్రజలందరికి తెలుసన్నారు. మత్స్యకారుల సమక్షంలో సీఎం స్వయంగా పాల్గొని భృతి అందజేయడం ప్రత్యేక విషయమని పేర్కొన్నారు. మత్స్యకార భీమా పథకం ద్వారా వేటకు వెళ్లిన సమయంలో ప్రమాదాలకు గురైన కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. గత ఏడాది 66 మంది కుటుంబాలకు భీమా సాయం అందించగా, ఈ ఏడాది 116 మంది కుటుంబాలకు సహాయం అందించినట్లు స్పష్టం చేశారు. మత్స్యకారుల భద్రత కోసం ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చిస్తోందన్నారు.

**స్థానికులకు ఉపాధి :** తుమ్మలపెంట ప్రాంతంలో ఏర్పాటు కానున్న పరిశ్రమల వల్ల స్థానిక యువతకు విస్తృత స్థాయిలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎంపీ పేర్కొన్నారు. బీపీసీఎల్‌తో పాటు పలు పరిశ్రమలు ఈ ప్రాంతానికి వస్తున్నాయని, ఇండోసోల్ కంపెనీ కూడా ఏర్పాటు కాబోతోందని చెప్పారు. ఉపాధి కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని యువత ఇంటి ముందుకే ఉద్యోగ అవకాశాలు వచ్చేలా చర్యలు తీసుకుంటోందని చెప్పారు.

**మత్స్యకారుల కోసం అధునాతన సాంకేతికత :** సాంకేతికతను వినియోగించి మత్స్యకారులకు మరింత సహకారం అందించేందుకు కూటమి ప్రభుత్వం డ్రోన్ వ్యవస్థను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. సముద్రంలో మత్స్యసంపద ఎక్కువగా ఉన్న ప్రాంతాలను జాలర్లకుముందుగానే తెలియజేసే విధంగా ఈ సాంకేతికత ఉపయోగపడుతుందన్నారు. తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి స్పష్టం చేశారు.

## సంక్షేమ ప్రధాత సిఎం నారా చంద్రబాబునాయుడు

### ఆయన నాయకత్వంలో కావలి నియోజకవర్గం అభివృద్ధి చెందుతోంది

కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి





**కావలి, మే 19 ప్రభాతవార్త :** సంక్షేమ ప్రధాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని ఆయన నాయకత్వంలో కావలి నియోజకవర్గం అతివేగంగా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి వ్యక్తం చేయడం జరిగింది. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా కావలి రూరల్ మండలం తుమ్మలపెంట గ్రామంలో మత్స్యకారులకు భరోసా కల్పించేందుకు మత్స్యకార సేవా కార్యక్రమంలో మంగళవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కావలి ఎమ్మెల్యే అయనను శాలువాలతో ఘనంగా సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం కావలి ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగు వారి ఆరాధ్యదైవం నందమూరి తారకరామారావు విచ్చేసిన తుమ్మలపెంట ప్రాంతానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని పేర్కొన్నారు. రాష్ట్రంలో గతంలో నెలకొన్న రాక్షసపాలనకు ముగింపు పలికి, ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. మత్స్యకారుల సంక్షేమానికి సిఎం చంద్రబాబు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షమందికి పైగా మత్స్యకార సేవ ద్వారా ఆర్థిక భరోసా కల్పించడం అభినందనీయమన్నారు. ఈ వయసులో కూడా ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తూ ప్రతి వర్గం సంక్షేమం కోసం పనిచేస్తున్న నాయకుడు చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. రాష్ట్రంలో మహిలల సాధికారత కోసం తీసుకుంటున్న చర్యలు చారిత్రాత్మకమని పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కావలి నియోజకవర్గాన్ని పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేయడంపై సిఎం ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. రామాయపట్నం పోర్ట్, బీపీసిఎల్ రిఫైనరీ, దగదర్తి ఎయిర్‌పోర్ట్, ఇండోసోల్ సోలార్ ప్రాజెక్టు, ఇఫ్కో కిసాన్ సెజ్ వంటి భారీ ప్రాజెక్టులు కావలి పరిసర ప్రాంతాల రూపురేఖలను పూర్తిగా మార్చనున్నాయని తెలిపారు. బిపిసిఎల్ రిఫైనరీ రావడం వల్ల కావలి ప్రాంతం జాతీయ స్థాయి పారిశ్రామిక మ్యాప్‌లో ప్రత్యేక స్థానం సంపాదించుకుటుందన్నారు. కావలి నియోజకవర్గంలోని 24మత్స్యకార గ్రామాల మత్స్యకారులు తమ గ్రామం నుంచి నేరుగా సముద్రంలోకి వెళ్ళేందుకు రాకపోకలకు ఇబ్బందులు లేకుండా మట్టిరోడ్లు నిర్మించాలని, ఇందుకు రూ.6.19కోట్లు అవసరమవుతాయని మంజూరు చేయాలని సిఎంకు విన్నవించారు. తీర ప్రాంతంలో రూ.6.20కోట్లతో బకింగ్‌హోమ్ కెనాల్ పూడిక తీసి అభివృద్ధి చేస్తే మత్స్యకారులు, రైతులు, స్తానిక ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. అలాగే కొండేటి డ్రైయిన్‌ను రీషెడ్యూల్ చేసి సమగ్ర అభివృద్ధి చేయాలని సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్ళారు. విజ్ఞప్తులపై సిఎం సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేశారు. కాలజ్ఞాని బ్రహ్మంగారు చెప్పినట్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో కావలి పట్టణాన్ని కనక పట్టణంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు.

## సీఎంకు పాటూరు చేనేత చీరలు అందించిన కలెక్టర్



**నెల్లూరు కలెక్టరేట్, మే 19, ప్రభాతవార్త** తుమ్మలపెంట పర్యటన విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి హెలిపాడ్‌లో పాటూరు కాటన్, సిల్క్ చీరలను నెల్లూరు జిల్లా కలెక్టరు హిమాన్షు శుక్ల అందించారు. కోవూరు మండలం గుమ్మలదిబ్బ, పాటూరు గ్రామములలో, నెల్లూరు రూరల్ మండలం నారాయణరెడ్డిపేట గ్రామము, కళా నైపుణ్యం గల చేనేత పారిశ్రామికులచే తయారు కాబడుచున్నవి. ఈ చీరల గొప్పతనాన్ని సీఎంకు కలెక్టర్ వివరించారు. గుమ్మల దిబ్బ, పాటూరు, నారాయణ రెడ్డి పేట గ్రామాల్లో సుమారుగా 225 మంది చేనేత కార్మికులు ఈ నైపుణ్యం గల పట్టుచీరలను తయారు చేయుచూ, ప్రాచీన కళను అందిపుచ్చుకొని ఈ చేనేత చీరలను తయారు చేయుచున్నారు. ఈ కార్మికులు తమ వృత్తి నైపుణ్యాంను తరతరాలుగా కొనసాగించుచు ప్రాచీన కళ అయినటువంటి చేనేత కలను అంతరించిపోకుండా కాపాడుతూ చేనేత వృత్తిని కొనసాగించుచున్నారు. ఈ చీరలు స్థానికంగా గల చేనేత కార్మికులచే ప్రత్యేకమైన కాటన్ మరియు సిల్క్‌ను ఉపయోగించి తయారు చేయడం వలన ఇవి చాలా తేలికగాను మన్నికగాను ఉండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రాచీన చేనేత కళా ఔన్నత్యమును కాపాడుచున్నవి.

## సీఎం చంద్రబాబుకు వేమిరెడ్డి దంపతులు ఘన స్వాగతం



**నెల్లూరు, మే 19, ప్రభాతవార్త - వైద్యం** మత్స్యకారుల జీవనోపాధికి భరోసా కల్పించేందుకు మత్స్యకారుల సేవలో పథకాన్ని కావలి నియోజకవర్గం తుమ్మలపెంట నుంచి లాంఛనంగా ప్రారంభించేందుకు మంగళవారం విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం పలికారు. సీఎం చంద్రబాబు వేమిరెడ్డి దంపతులను ఆత్మీయంగా పలకరించారు. వారి వెంట టీడీపీ నాయకులు, అధికారులు ఉన్నారు.

# తీరం మనదే ! మత్స్యసంపదా మనదే !!

- మన జలాల్లో గస్తీ పెంచి మత్స్యకారుల హక్కులు కాపాడతాం
- చేపల వేటకు సబ్సీడీపై 200 మెకనైజ్డ్ బోట్లు
- సీవీడ్ సాగుతో మత్స్యకార మహిళలకూ ఉపాధి అవకాశాలు
- నీటి వనరుల్లో చేపల సాగు చేసుకునే అధికారం మత్స్యకారులదే
- మత్స్యకారుల సేవలో భాగంగా రూ.262 కోట్లను పంపిణీ చేసిన సీఎం
- ప్రజా ప్రభుత్వానిది సంక్షేమం గొడ్డలి పార్టీది ఫేక్ ప్రచారం
- నెల్లూరు జిల్లా కావలిలో మత్స్యకారుల సేవలో కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు






**కావలి (నెల్లూరు), మే 19, ప్రభాతవార్త :** తీర ప్రాంత అభివృద్ధిలో మత్స్య కారులకు భాగస్వామ్యం కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మత్స్య కారుల సంక్షేమానికి.. వారి జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని సీఎం వెల్లడించారు. కొందరు కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని అలాంటి వారు చేసే ఫేక్ ప్రచారాలను పట్టించు కోవద్దని స్పష్టం చేశారు. నెల్లూరు కావలి నియోజకవర్గం తుమ్మలపెంట గ్రామంలో మంగళవారం మత్స్య కారుల సేవలో కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. వేట నిషేధ సమయంలో 1,30,796 మంది మత్స్య కార కుటుంబాలకు రూ. 261.50 కోట్ల ఆర్థిక సాయాన్ని అందించారు. మత్స్య కారుల సేవలో కార్యక్రమంతో మత్స్య కారుల కుటుంబానికి రూ.20 వేలు చొప్పున ఆర్థిక సాయాన్ని అందించారు. సీఎం ప్రసంగిస్తున్న సమయంలోనే మత్స్య కారుల సేవలో లబ్దిదారుల ఖాతాల్లోకి నిధులు జమ అయ్యాయి. దీంతో తమకు డబ్బులు జమ అయ్యాయంటూ సంతోషం వ్యక్తం చేస్తూ సెల్ ఫోన్లల్లో వచ్చిన మెసేజీలను ముఖ్యమంత్రికి లబ్దిదారులు చూపించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."సముద్ర తీర ప్రాంతంలో పోర్టులు వస్తే అభివృద్ధి జరుగుతుంది. తీర ప్రాంతంలో జరిగే అభివృద్ధిలో మత్స్య కారులకూ భాగస్వామ్యం ఉండాలి. అభివృద్ధిని మత్స్య కారులు అందిపుచ్చుకునేలా ప్రణాళికలు చేస్తాం. కావలి ప్రాంతంలో సాగర్ డిఫెన్స్ సంస్థ ఏర్పాటు అవుతోంది. దీని ద్వారా స్థానికులకే ఉపాధి, ఉద్యోగాలు లభిస్తాయి. రూ.288 కోట్లతో జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ నిర్మాణం చేపడుతున్నాం. మత్స్య కారులను ఆర్థికంగా బలోపేతం చేసేలా జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ కేంద్రంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. వీటిపై కొందరు అపోహలు సృష్టించే ప్రయత్నం చేశారు. ఈ విషయంలో ఎలాంటి అపోహలకూ తావులేదు. ఫేక్ ప్రచారాలను నమ్మ వద్దు. ఈ తీరం మనది, బోటూ మనదే.. ఇక్కడ సంపద కూడా మనదే. ఈ విషయంలో రాజీ లేదు. మన తీరప్రాంతానికి పొరుగు రాష్ట్రం వారు ఎవరొచ్చినా సహించేది లేదు. మత్స్యకారుల హక్కులు కాపాడతాం. మన తీరప్రాంతంలో నిఘా పెట్టి పొరుగు రాష్ట్రాల బోట్లు రాకుండా చర్యలు తీసుకుంటాం. తీరం మనదే, బోటు మనదే వేటా మనదే ఇదే సీబీఎన్ మాట."అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

### మత్స్య ఉత్పత్తులకు మార్కెటింగ్ మేనేజర్ లా వ్యవహరిస్తా

"రాష్ట్రంలోని రిజర్వాయర్లు, చెరువుల్లో నీళ్ల నిండుగా ఉన్నాయి. అక్కడ చేపల పెంపకం చేపట్టండి. ఆ మత్స్య సంపదను విక్రయించుకునే హక్కులను మత్స్య కారులకే అప్పగించాం. రాష్ట్రవ్యాప్తంగా నీటి వనరుల్లో ఫిష్ సీడ్ ను అందించేలా మత్స్య శాఖకు ఆదేశాలిచ్చాం. చేపల వేటతో పాటు కొత్త ఆదాయ మార్గాలను కూడా మత్స్య కారులకు అందుబాటులోకి తెస్తాం. మన రాష్ట్రానికి సుదీర్ఘ సముద్ర తీరప్రాంతం ఉంది. సముద్ర తీరప్రాంతంలో నివసించే మత్స్య కారుల జీవితాల్లో వెలుగులు నింపేలా చర్యలు చేపడుతున్నాం. టెక్నాలజీతోపాటు... వినూత్న పద్దతుల ద్వారా మత్స్య కారులను ఆర్థికంగా ఆదుకుంటాం. చేపల వేటకు వెళ్లే మత్స్య కారులకు అండగా నిలబడడమే కాకుండా... మత్స్య కార మహిళలకు ఉపాధి కల్పించి.. ఆర్థిక సాధికారత కల్పిస్తాం. సీవీడ్ కల్చర్ ద్వారా మత్స్య కారుల జీవితాల్లో వెలుగులు నింపుతాం. మత్స్య కార మహిళలు, డ్వాక్రా సంఘాల మహిళలు సముద్రపు నాచు పెంపకం ద్వారా అదనపు ఆదాయం వచ్చేలా చేస్తాం. చేపలు మంచి పౌష్టికాహారం. ప్రపంచవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉంది. ప్రోటీన్ ఉన్న ఈ ఆహారానికి అన్ని చోట్లా గిరాకీ ఉంది. మత్స్య ఉత్పత్తులకు గిరాకీ సృష్టించేలా మార్కెటింగ్ మేనేజర్ గా వ్యవహరిస్తాను."అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

### మత్స్య కారుల సేవలో ఉంటాం... అండగా నిలుస్తాం

"దేశంలో చేపల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉంది. ఇది కొనసాగాలంటే... మత్స్య కారులకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలి... వారికి అండగా నిలవాలి. ఆ దిశగా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోంది. మత్స్య కారులకు మేం అండగా ఉంటాం. మెకనైజ్డ్, మోటరైజ్డ్ డీజిల్ పడవలకు లీటరుకు రూ.9 మేర డీజిల్ సబ్సిడీ ఇస్తున్నాం. 202627లో రూ.50 కోట్ల విలువైన డీజిల్ సబ్సిడిని మత్స్య కార బోట్లకు అందించాం. రూ.3256 కోట్లతో 9 ఫిషింగ్ హార్బర్లు, 8 ఫిష్ ల్యాండింగ్ సెంటర్లను కూడా ప్రభుత్వం నిర్మిస్తోంది. మత్స్య కారుల రక్షణ కోసం సముద్రంలో 4,550 ట్రాన్స్ పాండర్లను ఏర్పాటు చేసి కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేశాం. పడవలు, వలలు, పరిహారం సకాలంలోనే ప్రభుత్వం అందిస్తోంది. 200 మెకనైజ్డ్ బోట్లను మత్స్యకారుల కోసం శాంక్షన్ చేస్తాం. 60 శాతం సబ్సిడీ ఇవ్వటంతో పాటు మిగిలిన మొత్తాన్ని రుణంగా మంజూరు చేస్తాం. మత్స్య కారులు సముద్రంలో వేటకు వెళ్లినప్పుడు చేపలు ఎక్కడ లభ్యం అవుతాయో అనే సమాచారాన్ని కూడా ఇస్తున్నాం. మెకనైజ్డ్ బోట్లతో సులువుగా చేపల వేట చేసేలా ప్రభుత్వం సహకారం అందిస్తుంది. ఆక్వా కల్చర్ కు అభివృద్ధి కోసం ఒక్కో యూనిట్ కు రూ.1.50కే విద్యుత్ సరఫరా చేస్తున్నాం. మన రాష్ట్రానికి ఏ రంగంలో ఆదాయం వస్తుందో దానిపై శ్రద్ధ పెట్టి ప్రోత్సాహకాలు అందిస్తున్నాం. చేపల వేట నిషేధ సమయంలో మత్స్య కారుల సేవలో పేరిట రూ.20 వేల చొప్పున చేయూత అందిస్తున్నాం. రాష్ట్రంలో మత్స్య కారుల సంక్షేమం గురించి నిరంతరం ఆలోచిస్తూ వారిని ఆదుకుంటున్నాం. ఉమ్మడి రాష్ట్రంలో ప్రతీ మత్స్య కార కుటుంబానికి 50 కేజీల చొప్పున బియ్యం ఇచ్చి సాయం చేశాం. 201419 మధ్యలోనూ చేపలవేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ.10 వేల వరకూ ఆర్థిక సాయం చేసి టీడీపీ ప్రభుత్వం ఆదుకుంది. మళ్లీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.20 వేలకు ఆర్థిక సాయాన్ని పెంచి ఇస్తున్నాం."అని ముఖ్యమంత్రి వివరించారు.

### విధ్వంసం నుంచి వికాసం వైపు.....

గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. ఎక్కడా అభివృద్ధి చేయలేదు. సంక్షేమం అందించలేదు. అన్ని రంగాలను విధ్వంసం చేశారు.. వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. అలాగే మత్స్య రంగం కూడా దెబ్బతినేలా చేశారు. రాష్ట్రానికున్న సుదీర్ఘమైన తీరప్రాంతంలో లక్షల మంది మత్స్య కారులు చేపల వేటతో ఉపాధి పొందుతున్నారు. వారికి నాటి ఐదేళ్ల పాలనలో కష్టాలే ఉన్నాయి. 201924 మధ్యలో చేపల ఉత్పత్తి దారుణంగా పడిపోయింది. వ్యవసాయం, నిర్మాణ రంగం తర్వాత మత్స్య సంపద పైనే ఎక్కువ మంది ఆధారపడుతున్నారు. ఇలాంటి రంగాన్ని కూడా వాళ్లు విధ్వంసం బాట పట్టించారు. గొడ్డలి పార్టీ లేనిపోని కుట్రలు చేస్తోంది. కూటమి ప్రభుత్వం సంక్షేమం చేస్తుంటే గొడ్డలి పార్టీ ఫేక్ ప్రచారాలు చేస్తోంది. బాబాయ్ హత్య నుంచి పెద్ద దస్తగిరి వరకూ హత్యలు చేస్తూ... కుట్రలు పన్నుతూ రాష్ట్రాన్ని వెనక్కు లాగుతోంది. వైసీపీ చేసిన విధ్వంసాన్ని సరి చేయడానికి 23 నెలల సమయం పట్టింది. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అందించటంతో పాటు విశాఖ, అమరావతి, తిరుపతి రీజియన్లుగా ఏపీని అభివృద్ధి చేస్తున్నాం. బుల్లెట్ స్పీడ్ లో ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. 24 లక్షల మందికి ఉద్యోగాలు కూడా వస్తాయి. రాయలసీమలో డిఫెన్సు, డ్రోన్స్, స్పేస్ ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్ రంగంలో పరిశ్రమలు వస్తున్నాయి. రాయల్ ఎన్ ఫీల్డ్ సంస్థ తిరుపతి వద్ద బుల్లెట్ మోటారు సైకిల్ తయారీ ప్లాంట్ ఏర్పాటు చేస్తోంది. నెల్లూరు జిల్లాకు పెద్ద ఎత్తున పరిశ్రమలు వచ్చాయి. మరిన్ని వస్తాయి. పారిశ్రామికంగా జిల్లా అభివృద్ధి చెందుతుంది. ఈ ప్రాంతంలో 25 మత్స్య కారుల గ్రామాలను కనెక్టు చేస్తూ మెటల్ రోడ్లు వేస్తాం. నార్త్ బకింగ్ హామ్ కెనాల్ డీసిల్టింగ్ కు రూ.6.19 కోట్లను మంజూరు చేస్తున్నాం. ఈ కాలువను ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ గానూ తీర్చిదిద్దుతాం. ప్రతీ ఇంటిపైనా, పొలంలోనూ సోలార్ రూఫ్ టాప్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసుకునే అవకాశం కల్పిస్తున్నాం. కావలి నియోజకవర్గం తుమ్మలపెంట గ్రామాన్ని ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దుతాం."అని ముఖ్యమంత్రి చెప్పారు.



### టీడీపీ డీఎన్ఏలోనే బీసీలు

టీడీపీ డీఎన్ఏలోనే బీసీలు ఉన్నారు. బీసీలకు టీడీపీకి దశాబ్దాల అనుబంధం. చేనేత కార్మికులకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. నాయీ బ్రాహ్మణులకు రూ.25 వేల వేతనం, వడ్డెర్లకు, గీత కార్మికులకు గనులు, మద్యం దుకాణాలను కేటాయిస్తున్నాం. 45 ఏళ్లుగా బీసీలు టీడీపీని ఆదరించారు. వారి రుణం తీర్చుకుంటాం. బీసీల కోసం... బీసీ మహిళల కోసం కొత్త విధానాలను అమల్లోకి తెచ్చి.. వారిని ఆర్థికంగా చేయూత ఇస్తున్నాం. సీవీడ్ లాంటి కొత్త ప్రత్యామ్నాయాలను ఎంచుకోవటం ద్వారా అదనపు ఆదాయం సంపాదించేలా చర్యలు చేపడతాం. మత్స్య కారుల జీవన ప్రమాణాలు పెంచటమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది. మత్స్య కార యువతకు నైపుణ్యాలు నేర్పి ఆదాయాన్ని రెట్టింపు చేసేలా ప్రయత్నిస్తున్నాం. ప్రజాప్రతినిధులు, అధికారులు అంతా ప్రజల సేవకులే. జవాబుదారీతనంతో పనిచేయాలనే లక్ష్యాన్ని పెట్టాం. పశ్చిమ ఆసియాలో యుద్ధ ప్రభావం మనపై కూడా పడింది. ఆయిల్ ధరలు పెరిగాయి. గ్యాస్ కొరత ఉంది. మనం అంతా నా దేశం నా బాధ్యత అనుకుని పనిచేయాలి. ప్రధాని మోదీ 7 సూత్రాలను సూచించారు. వర్క్ ఫ్రమ్ హోమ్ చేయాలి. అనవసరపు ప్రయాణాలు తగ్గించుకుందాం. ప్రజా రవాణాను మాత్రమే వినియోగిద్దాం. బంగారం కొనుగోలును వాయిదా వేద్దాం. టూరిజం కోసం విదేశీ ప్రయాణాలు తగ్గించుకుందాం. మన దేశంలోనే పర్యాటక ప్రాంతాలు, బీచ్ లకు వెళ్లాలి."అని ముఖ్యమంత్రి సూచించారు.

### మత్స్యకార మహిళలకు సీవీడ్ సాగులో శిక్షణ

మత్స్య కారుల సేవలో బహిరంగ సభా వేదిక సమీపంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ, ఉద్యాన శాఖల స్టాళ్లను ముఖ్యమంత్రి తిలకించారు. అలాగే సీవీడ్, తీర ప్రాంత నిఘా కేంద్రాన్ని సందర్శించారు. తీర ప్రాంతంలో సముద్రపు నాచు సాగు చేసేలా మత్స్య కార మహిళలకు శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని ఈ సందర్భంగా సీఎం ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ సీఎస్ఎంసీఆర్ఐ సహకారంతో మత్స్యకార మహిళలు అదనపు ఆదాయం పొందేలా సీవీడ్ కల్చర్ చేసేందుకు శిక్షణ ఇవ్వనున్నారు. తీరప్రాంతాల్లో మహిళలు సముద్రంలో సీవీడ్ సాగు చేసేలా శిక్షణతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ మేరకు మత్స్యకార మహిళల శిక్షణకు నిధులు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నెల్లూరు జిల్లా తీరప్రాంతంలో నిరంతర పర్యవేక్షణ కోసం జాయింట్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ ఫర్ సీ పెట్రోలింగ్ కేంద్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు సందర్శించారు. మెరైన్ పోలీస్, మత్స్యశాఖ, అటవీశాఖ, స్థానిక మత్స్య కారులతో సంయుక్తంగా సీ పెట్రోలింగ్ జాయింట్ యాక్షన్ టాస్క్ ఫోర్సు ను ఏర్పాటు చేశారు. ఇతర రాష్ట్రాల మత్స్యకారుల బోట్లు చొరబడకుండా గస్తీ కోసం శాటిలైట్ చిత్రాల సాయం తీసుకోవాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. డ్రోన్ల ద్వారా గస్తీ నిర్వహించి హెచ్చరికలు జారీ చేసే సాంకేతిక వ్యవస్థను అధికారులు సీఎం ఎదుట ప్రదర్శించారు. ఏపీ సరిహద్దుల్లోని సముద్ర జలాల్లోకి ప్రవేశించిన పొరుగు రాష్ట్రాల బోట్లకు తెలుగు, తమిళం ఇతర భాషల్లో హెచ్చరికలు జారీ చేసేలా డ్రోన్లను వినియోగిస్తున్నట్టు అధికారులు సీఎంకు వివరించారు. స్థానిక మత్స్య కార బోట్లు అంతర్జాతీయ జలాల్లోకి వెళ్లినప్పుడు హెచ్చరికలు వచ్చే జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థను సీఎం పరిశీలించారు. ఇక స్థానికంగా పండిన మామిడి కాయలను పరిశీలించిన ముఖ్యమంత్రి రైతును అభినందించారు. డీఆర్డీఓ, వెపన్ సిస్టమ్స్ తయారీ కంపెనీల స్టాళ్లను సీఎం సందర్శించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, అచ్చెన్నాయుడు, ఫరూఖ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే కావ్యా కృష్ణారెడ్డి తదితర ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అవకాశం కల్పిస్తున్నామన్నారు. నెల్లూరు జిల్లా తీర ప్రాంతంలో నిరంతరం పర్యవేక్షణ కోసం జాయింట్‌యాక్షన్ టాస్క్‌ఫోర్స్ పర్‌సి పెట్రోలింగ్ కేంద్రాన్ని సిఎం సందర్శించారు. మత్స్యకారుల బోట్లు చొరబడకుండా గస్తీ కోసం శాటిలైట్ చిత్రాల సాయం తీసుకోవాలని ముఖ్యమంత్రి తెలిపారు. స్థానికంగా పండిన మామాడి కాయలనుపరిశీలించారు. అనంతరం రైతును అభినందించారు. డిఆర్‌డిఓ వెపన్‌సిస్టం తయారీ కంపెనీల స్టాల్స్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, అచ్చెన్నాయుడు, పరూఖ్, ఎంపి మేవిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే కావ్యా క్రిష్ణారెడ్డి, తదితర ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రంతో పోలిస్తే నెల్లూరుజిల్లా పనితీరు మెరుగ్గా ఉంది

జిల్లా కలెక్టర్‌ను ప్రత్యేకంగా అభినందించిన ముఖ్యమంత్రి

**కావలి, మే 19 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం, తుమ్మలపెంట గ్రామంలో మంగళవారం జరిగిన మత్స్యకార సేవలో చంద్రబాబునాయుడు ప్రభుత్వ శాఖల వారీగా సమీక్షిస్తూ నెల్లూరు జిల్లా పలు విభాగాల్లో రాష్ట్రస్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించిందని వెల్లడించారు. జిల్లాలో ప్రభుత్వ శాఖల పనితీరుపై ప్రజలు అధికశాతం సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్లాను సిఎం ప్రత్యేకంగా అభినందించారు. తమ శాఖల పరిధిలో ఉత్తమ ఫలితాలు సాధించిన అధికారులను ప్రజల సమక్షంల అభినందించారు. ఇరిగేషన్ శాఖ పనితీరు రాష్ట్రంతో పోలిస్తే మెరుగ్గా ఉందని పేర్కొంటూ జిల్లా ఇరిగేషన్ అధికారులను సిఎం ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ఫైర్ శాఖ అధికారులు సమర్థంగా పనిచేస్తున్నారని కొనియాడారు. సోషల్ వేల్ఫేర్ రెసిడెన్సియల్ సంస్థల నిర్వహణ, విద్యార్థుల సంక్షేమం విషయంలో అధికారులు మంచి పనితీరు కనబరుస్తున్నారని సిఎం ప్రశంసించారు. వ్యవసాయశాఖ అధికారులు రైతులకు సేవలందించడంలో భాగా పనిచేస్తున్నారని, యూరియా కొరత లేకుండా రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందించారని అభినందించారు. తాగునీటి సరఫరా వ్యవస్థ కూడా జిల్లాలో బాగుందని పేర్కొన్నారు. ధాన్యం సేకరణలో అధికారులు సమన్వయంతో పనిచేస్తూ మంచి ఫలితాలను సాధిస్తున్నారని తెలిపారు. అంగన్‌వాడి ఉద్యోగులు,గ్రామీణ స్థాయి మహిళలు, చిన్నారులకు అందిస్తున్న సేవలను సిఎం ప్రశంసించారు. వీధి దీపాల నిర్వహణలో అధికారులు, కాలేజ్ యజమాన్యాలు, బీసి హాస్టల్స్ అధికారులు, ఆర్టీఓ అధికారులు కూడా మెరుగైన పనితీరు కనబరుస్తున్నారని సిఎం పేర్కొన్నారు. సిఎం రిలీఫ్‌పండ్ అందిచండంలో రాష్ట్రంలోనే జిల్లా ప్రథమ స్థానంలో నిలవడం విశేషం అన్నారు. స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యక్రమం అమలు సంతృప్తికరంగా ఉందన్నారు. మిడ్‌డే మిల్స్ అములులో కూడా బాగా ఉందని పేర్కొన్నారు. దేవాలయాలకు తాగునీరు అందించే విషయంలో రాష్ట్ర సగటుతో పోలిస్తే 3శాతం తక్కువగా ఉందని సూచించారు. ఈ అంశంలో అధికారులు మరింత దృష్టి పెట్టాలని అదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు కూడా సంతృప్తికరంగా ఉందని సిఎం తెలిపారు. రీసర్వే, ఎఫ్‌లైన్ సర్వేలో జిల్లా ముందుంజులో ఉందన్నారు. పాఠశాల విద్యలో జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవడం అభినందనీయమన్నారు. అన్నాక్యాంటిన్లు, దీపం పథకం వంటి నిర్వహణను కూడా మెరుగుపరచాలని సూచించారు. జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్ల ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా పనిచేస్తోందని ఇదే స్పూర్తితో అధికారులు 90శాతం ప్రజలు సంతృప్తి చెందేలా పనిచేయాలని సిఎం సూచించారు. చాలా శాఖల అధికారులు బాగా పనిచేశారని, కొన్నిశాఖల పనితీరును ఇంకా మెరుగుపరచుకోవాలని సూచించారు. రాష్ట్రంలో సంక్షేమాన్ని అభివృద్దిని బుల్లెట్ స్పీడ్‌తో పరుగులు పెట్టిస్తున్నామని జిల్లా స్థాయిలో అధికార యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసి ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరువ చేయాలని



## మత్స్యకారుల ఆత్మగౌరవాన్ని కాపాడుతున్న ప్రభుత్వం మనదే

- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి
- కోవూరు నియోజకవర్గంలోని 3,392 మత్స్యకార కుటుంబాలకు రూ.6.78 కోట్ల ఆర్థిక సాయం







**ఇందుకూరుపేట, మే 19, ప్రభాతవార్త** మత్స్యకారుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మత్స్యకారుల సేవలో కార్యక్రమం మత్స్యకార కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే కాకుండా, వారి ఆత్మగౌరవాన్ని కాపాడే దిశగా ముందుకు సాగుతోందన్నారు. మంగళవారం కావలి మండలం తుమ్మలపెంటలో జరిగిన రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాల్గొని రాష్ట్ర వ్యాప్తంగా 1.30లక్షల మత్స్యకార కుటుంబాలకు వేట నిషేధ భృతిగా రూ.20వేల చొప్పున ఆర్థిక సాయం విడుదల చేశారు. ఈ సందర్భంగా కోవూరు నియోజకవర్గ పరిధిలోని కొల్లిమిట్టపాలెం గ్రామంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఆమె నేరుగా సీఎం కార్యక్రమం నుంచి కొల్లిమిట్ట పాలెం వెళ్లారు. మత్స్యకార కుటుంబాలను ఉద్దేశించి ప్రసంగించారు. ఎండలను సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కష్టపడుతున్నారని ఆమె పేర్కొన్నారు. వేద నిషేధ కాలమైన ఏప్రిల్ 14 నుంచి జూన్ 15 వరకు 61రోజులు సముద్రంపై ఆధారపడి జీవించే గంగపుత్రుల కుటుంబాల చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యలను గుర్తించి ప్రభుత్వం ఈ భృతిని అందిస్తోందన్నారు. మత్స్యకారుల సంక్షేమానికి 2014లోనే చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టారని, అంతకుముందే అన్నగారు, తెలుగుదేశం వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు మత్స్యకారుల అభ్యున్నతికి విశేష సేవలు అందించారని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో మత్స్యకారులకు కేవలం రూ.10వేల భృతి మాత్రమే అందించారని , ప్రస్తుతం కూటమి ప్రభుత్వం దాన్ని రూ.20వేలకు పెంచిందని వివరించారు. అలాగే ప్రమాద భీమాను రూ.5లక్షల నుంచి రూ.10లక్షల వరకు పెంచి మత్స్యకార కుటుంబాలకు మరింత భరోసా కల్పించిందని తెలిపారు. దేవుడి దయవల్ల ప్రమాదాలు జరగకూడదని కోరుకుంటున్నామని, ఒక వేళ అనుకోని ప్రమాదాలు జరిగితే, కుటుంబాలు రోడ్డున పడకుండా ఉండేందుకు ప్రభుత్వం వెంటనే భీమా సాయం అందజేస్తోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో అక్రమ బోర్డు సమస్యతో స్తానిక మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, వలలు చిరిగిపోవడం వల్ల వేటకు వెళ్లలేని పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. ఈ సమస్యను మెట్టమొదట తానే అసెంబ్లీలో ప్రస్తావించినట్లు గుర్తు చేశారు. ఇటీవల జరిగిన దురదృష్టకర ఘటన అనంతరం ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టిందన్నారు. మత్స్యకారులకు భద్రత కల్పించిందని చెప్పారు. గత ప్రభుత్వంలో రూ.10వేలుగా ఉన్న వేట నిషేధ భృతిని ప్రస్తుత కూటమి ప్రభుత్వం రూ.20వేలకు పెంచిందని, అదే విధంగా రూ.5లక్షలుగా ఉన్న మత్స్యకార భీమాను రూ.10లక్షలకు రెట్టింపు చేశారని ఎమ్మెల్యే తెలిపారు. పోయిన సంవత్సరం మొదటి సారి రూ.20వేలు ఇచ్చారని, ఈ సంవత్సరం 2026 లో మే 19 న రూ.286 కోట్లు నేరుగా మత్స్యకారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారని తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం రూ.28 కోట్లు అదనంగా అందజేశారని వివరించారు. సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా ప్రతి మత్స్యకార కుటుంబానికి మేలు జరిగేలా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తోందన్నారు. కోవూరు నియోజకవర్గంలో మొత్తం 755 బోట్లను గుర్తించి, అర్హులైన 3,392 మత్స్యకార కుటుంబాలకు రూ.20వేల చొప్పున మొత్తం రూ.6 కోట్ల 78 లక్షల 40 వేల ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. విడవలూరు మండలంలో 428 బోట్లకు సంబంధించి 2,081 కుటుంబాలకు రూ.4కోట్ల 16 లక్షల సాయం, ఇందుకూరుపేట మండలంలో 327 బోట్లకు చెంది 1,311 కుటుంబాలకు రూ.2కోట్ల 62 లక్షల 20 వేల సాయం అందిందని పేర్కొన్నారు. ఈ సాయం కేవలం ఆర్థిక విషయం మాత్రమే కాదు, మత్స్యకారుల ఆత్మగౌరవానికి సంబంధించిన విషయమని ఎమ్మెల్యే నొక్కి చెప్పారు. మత్స్యకారులు అంటే గర్వంగా చెప్పుకునే స్థాయికి తీసుకెళ్తున్నారని, నాడు వ్యాపారులకు కూలీలుగా ఉన్న మత్స్యకారులను ఆత్మ గౌరవంతో జీవించేలా చేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. తీరం మనదే, బోటు మనదే వేట మనదే ఇది సీబీఎన్ మాట అని ముఖ్యమంత్రి తుమ్మలపెంటలో చెప్పిన మాటల స్ఫూర్తి ఇదేనని పేర్కొన్నారు. మత్స్యకార కార్పొరేషన్ కమిటీ ఏర్పాటు చేయాలని తాను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళానని, ఆయన పరిశీలిస్తానని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు. మత్స్యకారులను అడ్డంపెట్టుకుని రాజకీయాలు చేసే వారిని ప్రజలే గమనిస్తున్నారని, ఎవరు నిజంగా మత్స్యకారుల పక్షాన నిలబడ్డారో ప్రజలకు స్పష్టంగా తెలుసన్నారు. తీర ప్రాంత గంగపుత్రుల ఆత్మగౌరవాన్ని కాపాడే ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వమని, యువనాయకుడు నారా లోకేష్ కూడా మత్స్యకారుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని తెలిపారు. ఇంత ఎండలో కార్యక్రమంలో పాల్గొన్న మత్స్యకార సోదరీ సోదరులందరికి కృతజ్ఞతలు తెలిపారు. అందరి ఖాతాల్లో రూ.20 వేలు జమ అయ్యాయని భావిస్తున్నామని, వేట నిషేధ సమయంలో యువకులు ఏ పనిలో నిమగ్నమవుతున్నారో వచ్చి మాట్లాడాలని కోరారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి స్పష్టం చేశారు.

## విద్యార్థికి ఉజ్వల భవిష్యత్తు కు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రూ. లక్ష ఆర్థిక చేయూత



**నెల్లూరు, మే 19, ప్రభాతవార్త-** వైద్యం నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. సంగం మండలం, సిద్దిపురం గ్రామానికి చెందిన దేగా మనోహర్ రెడ్డి కుమారుడు చంద్రిల్ రెడ్డికి ఆర్థిక సాయం అందించారు. ప్రస్తుతం డెహ్రాడూన్‌లోని ప్రతిష్టాత్మక రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కళాశాల (RIMC)లో 8వ తరగతి పూర్తి చేసుకుని, 9వ తరగతిలోకి అడుగు పెడుతున్న చంద్రిల్ రెడ్డి చదువు నిమిత్తం ఎంపీ స్పందించారు. మంగళవారం నెల్లూరులోని తన నివాసంలో విద్యార్థి చంద్రిల్ రెడ్డిని, వారి కుటుంబ సభ్యులను వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థి అద్భుతమైన బంగారు భవిష్యత్తును ఆకాంక్షిస్తూ, ఉన్నత చదువులకు మద్దతుగా లక్ష రూపాయలు నగదును సహాయంగా అందజేశారు.. దేశసేవలో భాగమయ్యే మిలిటరీ చదువుల్లో చంద్రిల్ రెడ్డి మరింతగా రాణించి, నెల్లూరు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఎంపీ ఆకాంక్షించారు. ఎంపీ చేతుల మీదుగా ఆర్థిక సాయం అందుకోవడం పట్ల విద్యార్థి కుటుంబ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు..

## వైకాపా విష ప్రచారం మానుకోవాలి



**కోట, మే 19 ప్రభాతవార్త :** వైకాపా నాయకులు తెదేపా పై విష ప్రచారం చేయడం మానుకోవాలని తెలుగుదేశంపార్టీ ఎస్సీ సెల్ నాయకులు మర్రిపోలయ్య, తిరుమూరు మురళి అన్నారు. వారు మంగళశారం కోట క్రాస్‌రోడ్డులో విలేకర్లతో మాట్లాడుతూ వైకాపా ఎంపి సురేష్ దళిత యువకుడుని హత్య చేసి డోర్ డెలివరి చేశారని వారు ఆరోపించారు. ఎప్పుడు ఎస్సీల సంక్షేమ కొరకు తెలుగుదేశంపార్టీ పాటు పాడుతుందన్నారు. గత వైకాపా ప్రభుత్వం దళితులపై అనేక అక్రమ కేసులు పెట్టిందన్నారు. గత వైకాపా ప్రభుత్వం ఎస్సీల గురించి ఏనాడు పట్టించుకోవలేదన్నారు. అందుకే ప్రజలు ఆ పార్టీకి 11 సీట్లుకే పరిమితం చేశారని విమర్శించారు. రానున్న స్దానిక సంస్ధల ఎన్నికల్లో కూడా ప్రజలు తగిన గుణ పాఠం చెబుతారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అనూక్, తదితరులు పాల్గొన్నారు.

## సోమిరెడ్డి అవినీతికి పాల్పడలేదని ప్రమాణానికి సిద్ధమా..?



**ముత్తుకూరు, మే 19, ప్రభాతవార్త :** సోమిరెడ్డి అవినీతికి పాల్పడలేదని ప్రమాణానికి సిద్ధమా అని ముత్తుకూరు మండల వైకాపా నాయకులు ప్రశ్నించారు. ముత్తుకూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, జడ్పీటీసీ సభ్యులు బందిలి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ సోమిరెడ్డి అవినీతి చేయకపోతే, ముడుపులు తీసుకోకపోతే, దొంగ బిల్లులు చేయించలేదని, రైతులను అడ్డుపెట్టి కోట్ల దోపిడీకి పాల్పడలేదని కాణిపాకం వస్తారా? శ్రీశైలం వస్తారా? లేదా తిరుపతి వస్తారా? ఎక్కడికి వస్తారో తేల్చుకోండి అని సవాల్ విసిరారు. తమ నాయకుడిని మేము తీసుకువస్తామని, మీరు అవినీతి చేశారని మా నాయకుడి చేత ప్రమాణం చేయిస్తామని స్పష్టంగా తెలిపారు. తామంతా కూడా ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నామని మరి మీరు మీ నాయకుడిని తీసుకువచ్చి ప్రమాణం చేయించడానికి సిద్ధమేనా? అని ప్రశ్నించారు. అనంతరం మండల వైసీపీ అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ సోమిరెడ్డి ఇరిగేషన్ పనులలో అవినీతికి పాల్పడుతున్నాడంటూ గత కొన్ని రోజులుగా కాకాణి గోవర్ధన్ రెడ్డి క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అనేక విషయాలను వెలుగులోకి తీసుకురావడం జరిగిందన్నారు. సోమిరెడ్డి తనపై వచ్చిన అవినీతి ఆరోపణలపై ఇరిగేషన్‌లో పనులు చేయకుండానే దొంగబిల్లులు చేసుకుంటూ అక్రమాలకు పాల్పడుతున్న వైనాన్ని గురించి సమాధానం చెప్పుకోలేక మాటల దాడికి సిద్ధపడ్డారన్నారు. సోమిరెడ్డికీ ,సోమిరెడ్డి అనుచరులకు, మేము ఒకటే ఛాలెంజ్ విసురుతున్నామని, సోమిరెడ్డి నీతిమంతుడు అయితే, సోమిరెడ్డి హయాంలో చేసిన పనులన్నిటిలో తాను ఇరిగేషన్ కు సంబంధించి ఒక్క రూపాయి కూడా లబ్ధి పొందలేదని, దొంగ బిల్లులు చేసుకున్న కాంట్రాక్టర్ల దగ్గర నుండి, తాను ముడుపులు అందుకోలేదని ప్రమాణం చేయగలడా అని ప్రశ్నించారు. సోమిరెడ్డి ప్రమాణం చేస్తే మేమందరం రైతులం నమ్ముతామన్నారు. సోమిరెడ్డి పై వచ్చిన ఆరోపణలకు సమాధానం చెప్పకుండా, ఎవడో ఒకడి చేత ప్రెస్ మీట్ పెట్టించి, తమ నాయకుడు గోవర్ధన్ రెడ్డి పై విమర్శలు చేయించి, పబ్బం గడుపుకోవడం చూస్తుంటేనే సోమిరెడ్డి ఎంత లోతు అవినీతిలో కూరుకుపోయాడో అర్థమయిపోతుందన్నారు. ఇరిగేషన్ పనులలో ఒకే పనికి పేర్లు మార్చి రెండు, మూడుసార్లు దొంగ బిల్లులు చేసుకున్న సంఘటనలు సర్వేపల్లి లో జరుగుతున్నాయన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో సాగునీటి విషయంలో దోపిడీ ఏమేరా జరిగిందని తమ నాయకుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి, రైతులతో కలిసి పర్యటించి, కాలువల వాస్తవ పరిస్థితులు చూసి రైతుల సమక్షంలోనే మీడియాతో మాట్లాడారని గుర్తు చేశారు. ఇప్పటికైనా సోమిరెడ్డికి ఆ దేవుడు మంచి బుద్ధి ప్రసాదించి చేతనైతే, ఓపిక ఉంటే రైతులకు, ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలు చేపట్టాలని, రైతులకు అన్యాయం జరిగే అవినీతి కార్యక్రమాలకు స్వస్తి పలకాలని హితవు పలికారు. తప్పులు చేసి, నోరు మెదపకుండా ఎవరో ఒక సూట్ కేస్ నాయకుల చేత మాట్లాడించడం కరెక్ట్ కాదన్నారు. మండలంలో ఎంతోమంది సీనియర్ నాయకులను పక్కనపెట్టి, అదృష్టవశాత్తూ మల్లికార్జున యాదవ్ నీకు ఒక పదవి దక్కింది, దాన్ని చూసుకుని విర్రవీగవద్దన్నారు. పదవి వచ్చింది కాబట్టి సంతోషంగా నాలుగు రూపాయలు సంపాదించుకో కానీ, పెద్దలను విమర్శిస్తే ఊరుకునేది లేదన్నారు. పూర్వం పెద్దలు ఒక సామెత చెప్పేవారని, పులిని చూసి నక్క ఒళ్లంతా వాతలు పెట్టుకుందంట ఇప్పుడు మీ వ్యవహారం కూడా అలాగే ఉందని అవహేళన చేశారు. తమ నాయకుడు గోవర్ధన్ రెడ్డిని చూసి నువ్వు ఏదేదో మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇప్పటికైనా అనవసర విమర్శలు మానుకోవాలని, లేదంటే ప్రజలే బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

## దివ్యాంగ జనుల కోసం..! ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ ఆధ్వర్యంలో ప్రపంచ స్థాయి సమగ్ర క్రీడా అకాడమీకి శంకుస్థాపన



**ముత్తుకూరు, మే 19, ప్రభాతవార్త :** భారతదేశంలోని అతిపెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారులలో ఒకటైన ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో నెల్లూరులోని (వెంకటాచలం) కాంపోజిట్ రీజినల్ సెంటర్ వద్ద ఇన్‌క్లూజివ్ స్పోర్ట్స్ అకాడమీ కోసం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ ఇండియా లిమిటెడ్ ఛైర్మన్ తారెక్ మొహమ్మద్ సుల్తాన్ అల్ ముగైరి, డైరెక్టర్ సైరస్ ఎరాచ్ కూపర్, సీఈఓ జన్మేజయ మహాపాత్ర, ఎన్ఐఈపీ ఐడీ డైరెక్టర్ డా. (మేజర్) బి.వి. రామ్ కుమార్, మరియు సీఆర్ సి డైరెక్టర్ శ్ఎస్.పి. మనోజ్ కుమార్ సమక్షంలో శంకుస్థాపన చేశారు. తమ సిఎస్ ఆర్ కార్యక్రమాల్లో భాగంగా ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ ఇండియా లిమిటెడ్, దివ్యాంగజనుల కోసం సమగ్ర ఇన్‌క్లూజివ్ స్పోర్ట్స్ అకాడమీ నిర్మాణానికి రూ. 4.5 కోట్లు అందజేస్తోందని, సి ఆర్ సి, భారత ప్రభుత్వం సామాజిక న్యాయం, సాధికారిత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఎన్ఐఈపీఐడీకు చెందిన ఒక శాఖ అని .ఈ.ఐ.ఎల్. ఎనర్జీ ఇండియా లిమిటెడ్ సీఈఓ జన్మేజయ మహాపాత్ర అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది వికలాంగుల నైపుణ్యాభివృద్ధి, పునరావాసం, సాధికారతలో ముఖ్యమైన పాత్ర పోషిస్తోందన్నారు. ప్రతి వ్యక్తికీ అభివృద్ధి చెందేందుకు, పోటీ పడేందుకు, తమ పూర్తి సామర్థ్యాన్ని సాకారం చేసుకునేందుకు అవకాశాలు అందుబాటులో ఉండాలని, ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ లో తాము నిజమైన పురోగతి అనేది అభివృద్ధి సమగ్రంగా ఉన్నప్పుడే సాధ్యమని నమ్ముతున్నామన్నారు. ఈ ఇన్‌క్లూజివ్ స్పోర్ట్స్ అకాడమీ ద్వారా, దివ్యాంగజనులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవడానికి, క్రీడల్లో ప్రతిభను మెరుగుప రుచుకోవడానికి, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో గౌరవప్రదంగా పాల్గొనడానికి ఒక ప్రత్యేక వేదికను సృష్టించాలని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం అర్థవంతమైన దేశ నిర్మాణం, సమాజ సాధికారత పట్ల తమ నిరంతర కట్టుబాటును ప్రతిబింబిస్తుందన్నారు. ఇన్‌క్లూజివ్ స్పోర్ట్స్ అకాడమీని శారీరక, మానసిక వికలాంగత కలిగిన వ్యక్తుల కోసం జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో అనేక క్రీడా విభాగాలను నిర్వహించగల అన్ని వాతావరణాలకు అనుకూలమైన ఇండోర్ క్రీడా స్టేడియంగా రూపకల్పన చేశామన్నారు. సుమారు 15,000 చదరపు అడుగుల అంతర్గత స్టేడియం ప్రదేశంలో బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, టీమ్ హ్యాండ్‌బాల్, పవర్‌లిఫ్టింగ్, బాస్కెట్‌బాల్, వాలీబాల్, ఫ్లోర్ హాకీ, ఫ్లోర్‌బాల్, వీల్‌చెయిర్ బాస్కెట్‌బాల్, సిట్టింగ్ వాలీబాల్, బోచ్చే తదితర క్రీడలను నిర్వహించవచ్చు అని తెలిపారు. అదనంగా ఈ స్టేడియంలో సుమారు 300 మందికి కూర్చునే సౌకర్యం, బాలురు, బాలికలు, అధికారుల కోసం వేర్వేరు డ్రెస్సింగ్ రూములు, మరుగుదొడ్లు, విద్యుత్ బ్యాకప్ సౌకర్యాలు కూడా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## హనుమజ్జయంతి అనంతర వారోత్సవాలు ప్రారంభం

- ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు



**పొదలకూరు, మే 19, ప్రభాతవార్త :** పొదలకూరులోని మారుతీనగర్‌లో వెలసి ఉన్న వీర అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం హనుమజ్జయంతి అనంతర వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. హనుమజ్జయంతి అనంతరం 13మంగళవారాలు ఉత్సవాలను నిర్వహించడం గత దశాబ్ద కాలంగా ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలో తొలి మంగళవారం పొదలకూరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. వేడుకల్లో భాగంగా స్వామివారికి అభిషేకాలు, ఆకు పూజలు జరిపారు. వీడిఆర్ మెడికల్ షాప్ యజమాని సాతులూరు వెంకట నాగ రాజశేఖర్, లక్ష్మీపార్వతి దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. అనంతరం భక్తులకు అన్నదానం జరిపారు. సాయంత్రం స్వామివారి గ్రామోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు తన్నీరు సురేష్ బాబు, రాజా సురేంద్రబాబు, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గుండవోలు వద్ద రోడ్డు ప్రమాదం..వ్యక్తి మృతి

**గుండవోలు(రాపూరు),మే19ప్రభాతవార్త :** మండలంలోని ఏపూరు..గుండవోలు గ్రామల మధ్య జాతియ రహదారి 565పై మంగళవారం మద్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుండవోలుకు చెందిన చలంచర్ల లక్ష్మయ్య(32) అనే గిరిజనుడు మృతి చెందాడు. ఇందుకు సంబంధించి రాపూరు ఎస్ఐ కె. తిరుమల రావు కథనం మేరకు కడప నుండి రాపూరు వైపు వస్తున్న లారీ ఏపూరు గండవోలు గ్రామల మధ్య జాతియ రహదారి 565పై ఎదురుగా బైక్‌ను ఢీ కొనడంతో బైక్‌పై వస్తున్న చలంచర్ల లక్ష్మయ్యను ఢీ కొనడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. మృతుడు రాపూరులో చేపలు విక్రయించుకొని తిరిగి తన స్వగ్రామమైన గుండవోలుకు వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతునికి బార్య, ఇద్దరు పిల్లలు వున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకోని విచారణ చేపట్టారు. ఈ మేరకు కేసు నమెదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తిరుమల రావు తెలిపారు.

## కలుషిత నీరు వస్తోందంటూ ఎంపీడీవోకు గ్రామస్తుల వినతి



**చేజర్ల, మే 19, ప్రభాతవార్త :** చేజర్ల మండలం చేజర్ల గ్రామపంచాయతీ దక్షిణ వీధి గ్రామస్తులు తాగునీటి సమస్యపై మంగళవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి అమర్‌కు అర్జీ సమర్పించి తమ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తుల కథనం ప్రకారం, గత సంవత్సరం నుంచి పంచాయతీ ద్వారా సరఫరా అయ్యే తాగునీటిలో డ్రైనేజీ పైపులైన్ లీకేజీ కారణంగా కలుషిత నీరు వస్తోందని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. కలుషిత నీటి కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించి స్వచ్ఛమైన తాగునీటిని అందించాలంటూ దక్షిణ వీధి గ్రామస్తులు ఎంపీడీవోను కోరారు. అధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

## చేజర్లలో ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వేడుకలు



**చేజర్ల, మే 19, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన చేజర్ల బస్టాండ్ సెంటర్లో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేజర్ల బస్టాండ్ సెంటర్లో ఆటో స్టాండ్ యూనియన్ నాయకులు నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం ఆదేశాల మేరకు జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య ఎంతో మందికి ఆదర్శవంతంగా నిలిచారని రాజకీయాలలో సరికొత్త ఒరవడిని కార్మికులకు నేర్పించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు సిఐటీయు నాయకులు రాజా, మండల కామ్రేడ్ నాయకులు కొర్రా రామిరెడ్డి, ఆటో యూనియన్ నాయకులు లక్ష్మీ నారాయణ, ఎస్‌కే రహమతుల్లా పాల్గొన్నారు.

## 232 మంది మత్స్యకారుల ఖాతాల్లో నగదు జమ

**కోట, మే 19 ప్రభాతవార్త :** కోట మండలంలో మత్స్యకారుల వేట నిషేదిత భృతి కింది 232 మందికి రూ ఒక్కక్కోరికి రూ 20 వేల వంతున వారి ఖాతాల్లో జమ అయినట్లు ఎఫ్‌డిఓ రెడ్డి నాయక్ తెలిపారు. ఆమేరకు సీఎం ఈ భృతిని విడుదల చేసినట్లు తెలిపారు. మత్స్యకారుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం వేట నిషేధ భృతి కింది రూ 20 వేలు చొప్పున విడుదల చేసిందన్నారు. గత సంవత్సరం 252 మందికి మంజారు అయితే ఈసారి ఆసంఖ్య 232కి తగ్గిందన్నారు.

## నాణ్యతలేని కండలేరు డౌన్ స్ట్రీమ్ మట్టి పనులు

- కాసుల కోసమే పనులు నిర్వహిస్తున్నట్టు అనుమానం - మట్టి కట్ట పటిష్టతకు తిలోదకాలు - మిడతల రమేష్



**నెల్లూరు అగ్రికల్చర్, మే 19, ప్రభాతవార్త :** కండలేరు డ్యామ్ మట్టికట్ట పటిష్ట పరిచే పనుల్లో డొల్లతనం స్పష్టంగా గోచరిస్తుందని బీజేపీ నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ ఆరోపించారు. మంగళవారం ఆయన కండలేరు డ్యామ్ మట్టికట్ట పనుల్లో నాణ్యత లోపించిందని, ఈ పనులపై తమకు అభ్యంతరాలు ఉన్నాయని నెల్లూరులో నీటిపారుదల శాఖ డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజనీర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కండలేరు డ్యామ్ మట్టికట్ట డౌన్ స్ట్రీమ్‌లో జరుగుతున్న పనులపై ప్రత్యేక అధికారి చేత దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ పనులు కేవలం కాంట్రాక్టర్ల కాసులు కోసమే చేపట్టినట్టుగా ఉన్నాయని వివరించారు. ఈ పనులేవి మట్టికట్ట పటిష్టతకు సంబంధించిన పనులు కావన్నారు. కండలేరు డ్యామ్ మట్టికట్ట లోపలి భాగంలో ఎనిమిది నుండి పది కిలోమీటర్ల మధ్య దెబ్బతిన్న రివిట్మెంటును పటిష్టపరచాల్సి ఉందన్నారు.

## క్రిస్ సిటీలో భారీ భూ కుంభకోణంను అరికట్టండి

- వందల కోట్ల భూ కుంభకోణం పై సమగ్ర విచారణ జరపాలి
- 60 ఎకరాల మైనింగ్ డాన్ ఎవరు ? - ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ.రామా నాయుడు



**గూడూరు, మే 19, ప్రభాతవార్త :** క్రిస్ సిటీ, భూముల కుంభకోణం పై రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సీపీఐ సంయుక్తంగా నిజ నిర్ధారణ కమిటీ పరిశీలించింది. గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యక్రమంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ రామా నాయుడు మాట్లాడుతూ క్రిస్ సిటీ పేరుతో దాదాపు 1300 ఎకరాలు భూమిని సేకరిస్తున్నారన్నారు. నాలుగు తరాలుగా ఆ భూముల్లో కటిక దరిద్రం అనుభవిస్తున్న పేదలు ఎకరా, అర ఎకరా, భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వర్షాధార పంటలు తప్ప, వేరే పంటలు వేయలేదు అన్నారు. ఆ భూముల్లో జీడి మామిడి, జామ్ ఆయిల్, సవక, కొద్దిగా వేరుశనగ పంటలు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. ఈ పొలాలలో వందల సంఖ్యలో తాటి చెట్లు కూడా ఉన్నాయని, వాటిని గీత కార్మికులు కల్లు గీసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారుచిల్లకూరు మండలము లోని పల్లె వారి దిబ్బ, తీగల పాలెం, తమ్మిన పట్నం ఈ గ్రామాల్లో 700 వందల కుటుంబాలు తాటి చెట్లు గీసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. దాదాపు 1300 ఎకరాలు భూమిని భూ సేకరణ కింద తీసుకోవడంతో 900 ఎకరాల భూమిని తమ్మిన పట్నం గ్రామ రెవెన్యూ పరిధిలో సేకరించారు. దీనికి గాను ప్రభుత్వం 400 ఎకరాలకే భూ పరిహారం చెల్లించాలన్నారు. మిగతా 500 ఎకరాలకు ఇప్పటి వరకు రూపాయి కూడా చెల్లించలేదన్నారు. గ్రామస్థులు తిరుపతి జిల్లాలో ఉన్నపుడు తిరుపతి జిల్లా కలెక్టర్‌కి, చిల్లకూరు తహసీల్దార్, గూడూరు ఆర్డీవోకి వినతి పత్రాలు ఇచ్చారన్నారు. జాయింట్ కలెక్టర్ నేరుగా భూములను పరిశీలించి అందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని ఇప్పటి వరకు ఎటువంటి న్యాయం జరగలేదన్నారు. తమ్మిన పట్నం గ్రామంలోని 291 సర్వే నెంబర్ లో 128 ఎకరాలు భూమి ఉంటే 60 ఎకరాల భూమి అనా మత్తుగా ఉందని, గ్రామస్తులది కాదని అధికారులు తేల్చేశారు అన్నారు. ఈ 60 ఎకరాల భూమి కి బదులు మైనింగ్ డాన్ కి మరొక చోట సిలికా భూములను ఇవ్వాలని ప్రతి పాదన చేయడం ఎంత వరకు సమంజసం అన్నారు. ఈ 60 ఎకరాల భూమి ఎవరిది, ఆయన పేరు ఏమి, ఆకాశం లో ఉన్నాడా, భూమి లోపల ఉన్నడా, గ్రామంలో లేని వ్యక్తిని ఈ భూములు అప్పగించడం ఎంతవరకు సమంజసం, ఆ మైనింగ్ డాన్ పేరు ను బహిర్గతం చేయాలని అధికారులు కు సవాలు విసిరారు. ఇదే నిజమైతే ఆ మైనింగ్ డాన్ కు భూమికి బదులు భూమిని ఇస్తున్నపుడు, 1300 ఎకరాల పేదలకు భూమికి బదులు భూమిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2013 భూ సేకరణ యాక్ట్ ప్రకారం ప్రభుత్వ అవసరానికి భూ సేకరణ చేయాలంటే గ్రామ సభలు జరిపి ప్రజల ఆమోదం తీసు కోవాలని తెలిపారు. ఈ 500 వందల ఎకరాల భూమికి పరిహారం ఇవ్వకుండా పేదల మధ్య తగాదాలు పెట్టీ కాలయాపన చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఇకనైనా పేద రైతులకు న్యాయం చేయాలన్నారు. అధికారపార్టీ కనుసైగల్లో అధికారులు భూ కుంభకోణం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. సిలికా భూ కుంభకోణాన్ని బహిర్గతం చేయమని చిల్లకూరు తహసీల్దార్, గూడూరు ఆర్డీవోని కోరుతున్నామన్నారు. భవిష్యత్ లో ప్రజలను సమీకరించి ప్రజా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సి హెచ్.ప్రభాకర్ , నెల్లూరు జిల్లా రైతు సంఘం అధ్యక్షులు షేక్ షాన్ వాజ్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి.శశి కుమార్, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు కొమ్మి నారాయణ, ఏ. ఐ.ఎస్.ఎఫ్ నాయకులు రిజ్వాన్, తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ప్రభుత్వంపై విషప్రచారం సిగ్గుచేటు వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**కావలి, మే 19 ప్రభాతవార్త :** మత్స్యకారుల జీవితాల్లో వెలుగుతు నింపుతున్న ప్రభుత్వంపై విషప్రచారం చేయడం సిగ్గుచేటని కుక్కతోక వంకర వైసిపి నేతల బుద్ధి చిందరవందర అని వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రజలకు మంచి జరుగుతుంటే జీర్ణించుకోలేక అబ ద్దాలు, విషప్రచారాలో రాష్ట్రంలో గందరగోళం సృష్టించేందుకు వైసిపి నేతలు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. నెల్లూరుజిల్లా కావలి రూరల్ మండలం తుమ్మల పెంట గ్రామంలో మత్యుకార బరోసా కార్యక్రమంలో సిఎం చంద్ర బాబునాయుడు మంగళశారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పాల్గొని మాట్లాడారు. మత్స్యకార శాఖలో కోట్లాదిరుపాయలు సంక్షేమ నిధులు నేరుగా జమ అవుతున్నా వాస్తవాలను వక్తీకరించి ప్రభుత్వంపై బుదరజల్లడం వైసిపికి వారి మానస పుత్రిక, అపద్దాల నిండుకుండ వారి దినపత్రికకు అలవాటై పోయిందన్నారు. మత్యుకారుల సంక్షేమంపై అసత్యాలు ప్రచారం చేసి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్న వారికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. గత ఐదేళ్ళలో వారికి కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూసిన వారు ఇప్పుడు మత్స్యకారుల సంక్షేమంపై మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అర్హత కలిగిన ప్రతి మత్స్య కారుడికి కూడా అన్యాయం జరగకుండా పూర్తి పారదర్శకంగా సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తున్నామని స్పష్టం చేశారు. 2019లో వేట నిషేద భృతిని రూ.10వేలకు పెంచాం ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.20లకు పెంచి మత్స్యకార కుటుంబాలకు అండగా నిలిచిందన్నారు. ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేసియా చెల్లింపులు నిలిచిపోయాయన్న ఆరోపణలు కూడా ఆయన ఖండించారు. అబద్దాలు, అసత్య ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టే రోజులు పోయాయని గణాంకాలు పారదర్శకత ప్రత్యేక లబ్దితో కూటమి ప్రభుత్వం మత్స్య కారుల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకువస్తోందన్నారు. ఎవరైనా విషప్రచారం చేస్తే ప్రజల ముందే అసలు నిజాలు బయటపెడుతామని ఆయన హెచ్చరించారు.

## పొదల మధ్య ఎలక్ట్రీషియన్ మృతదేహం.. హత్య ఆత్మహత్య..?

– పాల వాగు సమీపంలో కుళ్లిపోయిన స్థితిలో మృతదేహం లభ్యం

– ఘటనా స్థలాన్ని పరిశీలించిన సీఐ సుబ్బారావు, ఎస్సై ఉమామహేశ్వరరావు




**వింజమూరు, మే 19, ప్రభాతవార్త :** వింజమూరు నైరుతి దిక్కున ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ వింధ్య పరమేశ్వరి అమ్మవారి ఆలయ మార్గంలో తీవ్ర కలకలం రేగింది. పాల వాగు సమీపంలోని పొదల మధ్య ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం పడిఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. సమాచారం అందుకున్న వెంటనే కలిగిరి సీఐ పి.సుబ్బారావు, వింజమూరు ఎస్సై ఎం.ఉమామహేశ్వరరావు తమ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. పొదల మధ్య మూడు రోజుల క్రితం నాటి శం. పోలీసులు ఘటనా స్థలంలో విస్తృతంగా గాలించగా, పొదల మధ్య కుళ్లిపోయిన స్థితిలో ఉన్న మృతదేహం లభ్యమైంది. ఆ వ్యక్తి సుమారు మూడు, నాలుగు రోజుల క్రితమే మృతి చెంది ఉండటాన్ని పోలీసులు ప్రాథమికంగా అంచనా వేశారు. మృతదేహం వద్ద ఉన్న ఆధార్ కార్డు, బైక్ నంబర్ ఆధారంగా.. మృతుడు కలిగిరి మండలం వీర్నకొల్లు గ్రామానికి చెందిన మేదరమెట్ల వెంకటేశ్వర్లు కుమారుడు మేదరమెట్ల శ్రీకాంత్(32)గా గుర్తించారు. ఇంటికొస్తాడనుకుంటే.. అనంత లోకాలకు మృతుడి తండ్రి వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం వృత్తి రీత్యా ఎలక్ట్రీషియన్ అయిన శ్రీకాంత్ శనివారం మధ్యాహ్నం ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. ఎక్కడైనా కరెంటు పని చేసుకుంటూ ఉండి ఉంటాడని శని, ఆదివారాలు కుటుంబ సభ్యులు భావించారు. అయితే ఎంతకీ రాకపోవడంతో సోమవారం కలిగిరి పోలీసు స్టేషన్‌లో శ్రీకాంత్ కనిపించడం లేదంటూ ఫిర్యాదు చేశారు. అంతలోనే వింజమూరు కొండ దారిలో పాల వాగు సమీపంలో శవమై తేలడంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మిస్టరీగా మారిన మృతిః శ్రీకాంత్‌కు ఎవరితోనూ గొడవలు లేవని, ఎలాంటి దురుసు ప్రవర్తన లేని పద్ధతి గల యువకుడని తండ్రి కన్నీరుమున్నీరుగా విలపించారు. అసలు వింజమూరు కొండ ప్రాంతానికి శ్రీకాంత్ ఎందుకు వచ్చాడు..? ఇది ఆత్మహత్యా లేక ఎవరైనా ఇక్కడికి రప్పించి అంతమొందించారా..? అనే కోణంలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తల్లిదండ్రులు, బంధువుల సమక్షంలోనే మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించేందుకు పోలీసులు ఏర్పాట్లు చేశారు. వింజమూరు పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తును ముమ్మరం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై జయరాజు, కానిస్టేబుల్ సుభాన్‌లు ఉన్నారు.

## 50%శాతం రాయితీపై పశుదాణా

**వింజమూరు, మే 19, ప్రభాతవార్త :** వింజమూరు మండలంలోని రైతాంగానికి ప్రభుత్వం 50శాతం రాయితీపై పశుదాణాను అందిస్తోందని పశువైద్యాధికారి కొమ్మి కోటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రతి రైతు భరోసా కేంద్రంలో ఈ రాయితీ దాణా అందుబాటులో ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం మండల వ్యాప్తంగా సుమారు 37 బస్తాల దానా సిద్దంగా ఉందని ఆయన వివరించారు. 50 కేజీల బరువు ఉన్న ఒక్కో దాణా బస్తా అసలు ధరలో సగం రాయితీ పోను కేవలం రూ.555లకే రైతులకు లభిస్తుందని స్పష్టం చేశారు. పశుదానా అవసరమైన అర్హులైన రైతులందరూ తమ పరిధిలోని రైతు కేంద్రానికి వెళ్లాలని సూచించారు. అక్కడ ఉన్న పశు సహాయకుల సమక్షంలో నిర్ణీత నమూనాలో దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి కోటేశ్వరరావు కోరారు.

## చెంచులక్ష్మీ పురంలో అపరిచిత వ్యక్తి సంచారం



**బిట్రగుంట మే 19 తర్వాతవార్త :** బోగోలు మండలం చెంచులక్ష్మీ పురం గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తి ఇండ్ల మధ్యకు వచ్చి, ఇళ్లల్లోకి ప్రవేశించే ప్రయత్నం మంగళవారం చేశాడు, స్థానికులు గమనించి వ్యక్తిని అరువగా నడుచుకుంటూ వెళ్లిపోయినట్లు స్థానికులు తెలిపారు. ఆ వ్యక్తి హిందీ భాష మాట్లాడుతున్నట్టు తెలిపారు.. మరి ఆ వ్యక్తికి మతిస్థిమితం లేదా కావాలని అలా ప్రవర్తిస్తున్నాడో తెలియాల్సి ఉంది.

## వేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థులకు వినూత్న కార్యక్రమాలు



**కొడవలూరు, మే 19 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా మంగళవారం లైబ్రేరియన్ కె. రాజేశ్వరి ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు విద్యా, వినోద కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా విద్యార్థుల చేత గ్రంథాలయ ప్రతిజ్ఞ చేయించి, అనంతరం పుస్తక పఠనం కార్యక్రమం చేపట్టారు. తర్వాత భారత జాతీయ చిహ్నాలు (నేషనల్ సింబల్స్ ఆఫ్ ఇండియా) గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ బోర్డుపై రాసి వివరించారు. అనంతరం ఆక్టివిటీలో భాగంగా బాక్స్లో పదాలు రాయించే కార్యక్రమం నిర్వహించారు. విరామ సమయంలో విద్యార్థులతో క్యారమ్స్, చెస్, స్నేక్ అండ్ లాడర్ వంటి ఇండోర్ ఆటలు ఆడించారు. కార్యక్రమం ముగింపులో హాజరైన విద్యార్థులందరికీ బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.

## విపిఆర్ నేత్ర కొడవలూరులో ఉచిత కంటి వైద్య శిబిరం

**కొడవలూరు, మే 19: నెల్లూరు :** ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సౌజన్యంతో వి.పి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "విపిఆర్ నేత్ర" పేరిట ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు నాపా వెంకటేశ్వర్ల నాయుడు తెలిపారు. ఈ శిబిరం ఈ నెల 20, 21 తేదీలలో కొడవలూరు గ్రామంలోని షాదీ మంజిల్లో నిర్వహిం చనున్నట్లు పేర్కొన్నారు. శిబిరంలో ప్రజలకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. కొడవలూరు మండల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కంటి పరీక్షలు చేయించుకోవాలని నాపా వెంకటేశ్వర్ల నాయుడు కోరారు.

## ఏటూరులో ఫ్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ కిట్ల పంపిణీ



**చేజర్ల, మే 19, ప్రభాతవార్త :** చేజర్ల మండలం ఏటూరు గ్రామంలో మంగళవారం రైతులకు ఫ్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ కిట్లను పంపిణీ చేశారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రైతులకు నేల ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారిణి హిమబిందు మాట్లాడుతూ ఒక్కో కిట్‌లో 10 కిలోల బరువుతో 32 రకాల విత్తనాలు పొందుపరచబడి ఉన్నాయన్నారు. వీటిని పచ్చిరొట్టె పద్ధతిలో పొలాల్లో చల్లుకుని, నెల రోజుల అనంతరం దున్నుకుంటే నేలకు సత్తువ పెరిగి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు పురుగుమందుల వినియోగాన్ని కూడా తగ్గించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ఏటూరు గ్రామానికి చెందిన వెంకటరామయ్య పొలంలో 32 రకాల విత్తనాలను చల్లి ప్రదర్శన నిర్వహించారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ వరి పొలాల్లో ఈ విత్తనాలను చల్లి నేల సారాన్ని కాపాడుకోవాలని ఆమె సూచించారు.

## ఒక నెల - ఒక గ్రామం - నాలుగు సందర్శనలు



**విడవలూరు, మే 19, ప్రభాతవార్త:** మండలంలోని అలగానిపాడు గ్రామంలో "ఒక నెల – ఒక గ్రామం – నాలుగు సందర్శనలు" కార్యక్ర మంలో భాగంగా మూడో విడత గ్రామసభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహశీల్దార్ కె. చంద్రశేఖర్ హాజరయ్యారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తహశీల్దార్ కె. చంద్రశేఖర్కు మొత్తం 10 అర్జీలు అందజేశారు. వాటిలో భూముల మ్యూటేషన్, భూ రికార్డులలో తప్పిదాల సవరణకు సంబంధించిన 9 అర్జీలు కాగా, మరో ఒక అర్జీ ఇతర సమస్యకు సంబంధించినదిగా అధికారులు తెలిపారు. వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి సంబంధిత శాఖల ద్వారా త్వరితగతిన పరిష్కారం చేస్తామని తహశీల్దార్ పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అబ్దుల్ సలాం, వీఆర్వో నాగలక్ష్మి, స్థానిక అధికారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## యల్లాయపాలెం గ్రంథాలయానికి చైర్పర్సన్ సందర్శన



**యల్లాయపాలెం, మే 19 ప్రభాతవార్త:** మండలం యల్లాయపాలెం గ్రామంలో 1948 సంవత్సరంలో స్థాపించబడిన స్వర్గీయ ఈసనాక అన్నపూర్ణమ్మ శాఖ గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ మేకపాటి శాంతి కుమారి మంగళవారం సందర్శించారు. గ్రంథాలయ నిర్వహణ, పాఠకులకు అందుతున్న సేవలు, భవన పరిస్థితులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి సురేందర్ రెడ్డి, యల్లాయపాలెం సొసైటీ చైర్మన్ వంశీ రెడ్డి, గ్రామ పెద్దలు మరియు పాఠకులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి చైర్పర్సన్కు ఘన స్వాగతం పలికారు. గ్రంథాలయ అభివృద్ధికి సంబంధించిన కొన్ని అంశాలను సొసైటీ చైర్మన్ వంశీ రెడ్డి చైర్పర్సన్ దృష్టికితీసుకెళ్లగా, వాటిపై ఆమె సానుకూలంగా స్పందించారు. గ్రంథాలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తానని మేకపాటి శాంతి కుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బడుగు శ్రీనివాసులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలి

– 5 శాతం రిబేట్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, మే19 ప్రభాతవార్త :** పంచాయతీలు మరింత అభివృద్ధి పథంలో పయనించాలంటే ప్రజలు ఇంటి పన్నులు, కుళాయి పన్నులు సకాల ంలో చెల్లించి తమవంతు సహకారం అందించాలని డీఎల్‌పీవో డాక్టర్ పుత్తా రమణయ్య అన్నారు. కోవూరు పంచాయతీ కార్యాలయాన్ని మంగళ వారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సంద ర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో పన్నులు చెల్లించాల్సి న ప్రజలు ఈ నెల 31వ తేది లోగా చెల్లించి 5 శాతం రిబేట్‌ను పొందాలన్నారు. అదేవిధంగా చెత్తను ఎక్కడంటే అక్కడ పడవేయకుండా పంచాయతీ ఏర్పాటు చేసిన చెత్త కుండీలను లేదా ఇంటికి వచ్చే గ్రీన్ అంబాసిడర్లకు తడి చెత్త పొడి చెత్త రూపంలో వేరువేరుగా అందించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు కూడా ఈ నెలాఖరులోగా పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించి 5 శాతం రిబేట్‌పై ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. ఈ సందర్భంగా ఆయన పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావుకు పలు సూచనలు చేశారు.

## వైభవంగా పల్లకి సేవ




**కోవూరు, మే 19 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న దక్షిణాముఖ వీరాంజనేయ స్వామి దేవస్థా నంలో మంగళవారం ప్రాత:కాలమునే స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజా చార్యులు ఆధ్వ ర్యంలో అభిషేక పూజలను సాంప్రదా యబ ద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. ఈ సందర్భంగా స్వామివారిని నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం పల్లకి సేవ కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా హనుమాన్ చాలీసా భక్తబృందం వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకిషోర్ స్వామి, ఫణీంద్ర స్వామి, భక్తులు ఉన్నారు.

## ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి



**కోవూరు, మే 19 ప్రభాతవార్త :** కోవూరులోని సీతాపోలయ్య భవనంలో మంగళవారం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బజార్ సెంటర్‌లో వర్ధంతిని పురస్కరించుకుని మజ్జిగ చలివేంద్రంను ప్రారంభించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం. మోహన్‌రావు మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీ యమన్నారు. తన జీవితాన్ని బడుగు బలహీన వర్గాల ప్రజలసంక్షేమానికి కృషి చేసి మహనీయుడు ఆయనే అన్నారు. దక్షిణ భారత దేశంలో సీపీఎం పార్టీ బలంగా నాటుకుపోయేందుకు సుందరయ్య చేసిన సేవలు నిరుపమానం అన్నారు. అటువంటి వ్యక్తి ప్రస్తుతం మన మధ్య లేకపోయినా ఆ మహనీయుడు చేసిన అనేక త్యాగాలు ప్రతి ఒక్కరి మనస్సులో కొలువై ఉన్నాయన్నారు. సీపీఎం నేతలు బుజ్జయ్య, పెద్దబ్బయ్య, మల్లికార్జున రెడ్డి, ఉన్నారు.

## మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించిన సిపిఎం పార్టీ



**కావలి, మే 19 ప్రభాతవార్త :** అమరజీవి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా మంగళవారం సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రంను సిపిఎం సభ్యులు రాష్ట్ర సభ్యులు పొన్నూరు భాస్కరయ్య జన విజ్ఞానవేదిక నాయకురాలు జి.కళ్యాణిలు ప్రారంభించారు. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య లేనిలోటు ప్రజా ఉద్యమాలకు తీరని లోటని దక్షణభారత సిపిఎం పార్టీ నిర్మాత మార్క్సిస్టు మేధావి సుందయ్య అని కొనియాడారు. చట్టసభల్లో ఆయన చెప్పిన సమస్యలు అప్పటి ముఖ్యమంత్రుల ప్రధానమంత్రులు కూడా వినేవారని నిరంతరం ప్రజాసమస్యల పరిష్కారం కోసం రైతు కార్మికుల సమస్యల కోసం పోరాటాలు కొనసాగిస్తూ సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేసే వారిని తెలిపారు. ప్రస్తుత పెట్టుబడి దారి ప్రభుత్వాలకు కార్పొరేట్ శక్తు విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంల సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య సీనియర్ నాయకులు ఎస్.వెంకటయ్య, నాయకులు బి.క్రిష్ణయ్య, వై.క్రిష్ణమోహన్. జి.మదు సూదన్‌రావు, టి.సుబ్బరామశర్మ, సిఐటియు నాయకులు ఎం.పోలయ్య, జె.బాబు, జనవిజ్ఞాన వేదిక నాయకులు టి.సుబ్బారామశర్మ, జానకి, రాము, ఏ.రమణయ్య, యూటిఎఫ్, సిఐటియు ఇతర ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కావలి సభలో నిస్సిగ్గుగా చంద్రబాబు అబద్ధాలు

### మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి



**నెల్లూరు, మే 19, ప్రభాతవార్త– వైద్యం** నెల్లూరులోని వైఎస్సార్సీపీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి జగన్ ను విమర్శించేందుకే కావలిలో సభమత్స్యకారులకు భరోసా ఇవ్వని చంద్రబాబు సభమత్స్యకారులకు చేసింది చెప్పుకోలేక అబద్ధాలుజగన్ చేసిన పనుల్నీ తనవిగా చెప్పుకునేయత్నం పెట్టుబడులూ, ఉద్యోగాలపైనా అబద్ధాలేతొలి ఏడాది మత్స్యకారుల భరోసా ఎగ్గొట్టారు ఆ తర్వాత ఎంపిక చేసిన వారిలోనూ కోతలు రెండేళ్లుగా డీజిల్ సబ్సిడీలోనూ కోతలే మత్స్యకార భరోసాను 10 వేలకు పెంచింది జగన్ ఐదేళ్లలో మత్స్యకారులకు రూ.538 కోట్లు ఇచ్చారు. అంతకు ముందు బాబు ఇచ్చింది రూ.2 వేలే డీజిల్ పై సబ్సిడీ సైతం రూ.9కి పెంచిన జగన్ జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పైనా అబద్దాలేజగన్ పూర్తి చేస్తే తానే పూర్తి చేసినట్లు బిల్డప్మత్స్యకారుల సంక్షేమ ప్రదాత జగనే 20వేల కోట్లతో పోర్టులు, ఫిషింగ్ హార్బర్లకు శ్రీకారం నెల్లూరు చంద్రబాబు నెల్లూరు జిల్లా కావలి పర్యటనలో మత్స్యకారుల సేవలో కార్యక్రమం పెట్టి నిస్సిగ్గుగా, అబద్దాలు మాట్లాడారని, వారిని అన్ని విధాలుగా ముంచిన చరిత్ర ఆయనదే అని వైఎస్సార్సీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి స్పష్టంచేశారు. చంద్రబాబు ఇచ్చిన మత్స్యకారులభరోసా మొత్తం, డీజిల్ సబ్సిడీ,గల్లంతైన మత్స్యకార కుటుంబాలకు సాయంపెంచి ఇచ్చిన చరిత్ర జగన్మోహన్ రెడ్డిదే చంద్రబాబు నెల్లూరు జిల్లా కావలి పర్యటనకు వచ్చి మత్స్యకారుల సేవలో కార్యక్రమం ప్రారంభించారు. విజనరీ చంద్రబాబు తన ప్రసంగంలో ఎక్కడా మత్స్యకారులకు భరోసా కల్పించలేకపోయారు. ఇటీవల జగన్మోహన్ రెడ్డి కావలి పర్యటన తాలూకు వణుకు చంద్రబాబులో కనిపించింది. కావలిలో ఓ కార్యక్రమం పెట్టుకుని జగన్మోహన్ రెడ్డిని విమర్శించాలనే ఉద్దేశం తప్ప మత్స్యకారులకు ఏం చేశాడు, ఏం చేయాలను కుంటున్నాడు, మత్స్యకారులకు ఏం అన్యాయం జరిగిందన్న దానిపై ఎక్కడా మాట్లాడలేదు. చంద్రబాబు ప్రసంగంలో జగన్మోహన్ రెడ్డి చెప్పిన అన్ని అంశాలు పరిగణనలోకి తీసుకుని తమకు న్యాయం చేస్తారని మత్స్యకారులంతా ఆశించారు. చంద్రబాబు కార్యక్రమానికి ఎంపిక చేసుకున్న మత్స్యకారుల్ని మాత్రమే అనుమతించారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తొలి ఏడాది మత్స్యకారుల భరోసా ఎందుకు ఇవ్వలేదో చెప్పాలి. అంటే మత్స్యకారుల్ని వేట నిషేధం సమయంలో డబ్బులు ఇవ్వకుండా తొలి ఏడాది మోసం చేశారు. ఇవాళ అర్హత కలిగిన వారికి కూడా మత్స్యకారుల సేవలో డబ్బులు జమ చేయకుండా తొలగించారు. ముందుగా లక్షా 52 వేల మందిని ఎంపిక చేశామని చెప్పారు. తర్వాత అనేక కారణాలు చూపించి లక్షా 43 వేల మందికి కుదించారు. ఇప్పుడు చంద్రబాబు లక్షా 31 వేల మందికి ఇస్తున్నట్లు చెప్పారు. అర్హులకు అన్యాయం చేసిన తర్వాత ప్రకటించిన జాబితాలో ఉన్న వారిలోనూ 21 వేల మందిని తొలగించడం దారుణం కాక మరేమిటి ? ఇదేనా మత్స్యకారులకు మీరు చేస్తున్న సేవ ? మత్స్యకారులకు రెండేళ్లుగా డీజిల్ సబ్సిడీని కూడా కోత పెట్టి మొండి చేయి చూపించింది కాక ఇప్పుడు నాలుగు మాటల రాసుకొచ్చి సభలో అబద్దాలు వల్లెవేస్తున్నారు.

## విద్యుత్ అంతరాయం

**నెల్లూరు, మే 19, ప్రభాతవార్త– వైద్యం :** 11 కెవి తడికలబజార్ ఫీడర్ లో మరమ్మత్తుల కారణంగా విద్యుత్ అంతరాయం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు తడికల బజార్, ముకుందపురం, విజయగోపాలపురం ఇండస్ట్రీస్ ఏరియా, RSR స్కూల్ చుట్టు ప్రక్కల విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. వినియోగదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని తెలియచేస్తున్నాము.

## వెంగారెడ్డిపాలెంలో బడిపిలుస్తోంది




**సంగం మే 19 ప్రభాతవార్త :** సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మాజీ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి ఆద్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం 1 వ తరగతి విద్యార్థులు పాఠశాలలో చేర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాదికారులు సిఆర్ ఎంటిలు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యాకమీటి చైర్మన్, అంగన్‌వాడీ సిబ్బంది, ఆయా తదితరులు పాల్గోన్నారు.

## వైసిపి బుచ్చి టౌన్ ,రూరల్ కమీటి ఏర్పాటు



**బుచ్చి మే 19 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీకి సంబందించి పార్టీ బలోపేతానికి వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ 12 మంది సభ్యులను మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి నియమించారు. బుచ్చి నగర అద్యక్షులుగా షేక్ షాహుల్, కోడూరు మదుసూదన్‌రెడ్డి, షేక్ పెద్ద అల్లాబక్ష, ఇన్నమూరి నరసిం హరావు, బట్టేపాటి విల్సన్, మోర్ల భరత్, కంత అనంతమ్మ, కందుకూరు యానాదిరెడ్డి, మోర్ల జయంతి, షేక్ షకిలాబేగం, బిట్రగుంట ప్రమీలమ్మ, కడివేటి శ్రీనివాసులురెడ్డిని నియమించినట్లు తెలిపారు. అలాగే రూరల్ కి సంబందించి చెర్లో సతీష్‌రెడ్డి, పిడుగుమధు, మల్లు జయరామిరెడ్డి, తాళ్ళ వెంకటేశ్వర్లు, నెల్లూరు గోపాల్‌రెడ్డి, పిళ్ళిళ్ళ మురళీకృష్ణ, పోశంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, స్వర్ణ సుధాకర్, పత్తి వెంకటరమణారెడ్డి, తుమ్మలప్రసాద్‌రెడ్డిని నియమించారు. వీరు ప్రతి నెలలో రెండు సార్లు సమావేశమై పార్టీ బలోపేతానికి కృషి చేసే నిర్ణయాలు తీసుకుంటారు.

## మత్స్యకారులకు సేవ పథకం



**చిల్లకూరు, మే 19, ప్రభాతవార్త :** మండలంలోని మత్స్యకారుల సేవ పథకములో బాగంగా రెండవసారి విడుదల అయిన అటువంటి మత్స్య కారులు ప్యాకేజీ తమ్మినపట్నం పంచాయతీలో 541 కుటుంబాలు 20000 చొపున 1 కోటి 8 లక్షలు అందజేస్తున్నట్లు రాష్ట్ర యువత అధికార ప్రతినిధి కోట సతీష్ యాదవ్ పేర్కొన్నారు. తమ్మినపట్నం పంచాయతీలోని మత్స్యకారులందరు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి, నియోజకవర్గ శాసన సభ్యులు డా. పాశం సునీల్ కుమార్‌కి పాలాభిషేకాలు చేసి ధన్యవాదాలు తెలపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ మత్స్యకార ఉపాధ్యక్షుడు బక్తాని రామయ్య, గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు కొలంగారి సుబ్రహ్మణ్యం, గ్రామ బిసి సెల్ అధ్యక్షులు నాగుర్ బాబు, కొప్పాల సుబ్రహ్మణ్యం, నాగరాజు, లక్ష్మయ్య, దాసయ్య, మావిల శివ, మొలకయ్య, ఖాదర్ బాషా, మౌలా, మత్స్యకార నాయకులు అధిక సంఖ్యలో తధితరులు పాల్గోన్నారు.

## అధిక లోడుతో తిరుగుతున్న టిప్పర్లపై జనసేన ఫిర్యాదు

– నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న టిప్పర్ల పై చర్యలు తీసుకోవాలి



**గూడూరు, మే 19, ప్రభాతవార్త :** పరిమితికి మించి అధిక లోడులతో తిరుగుతున్న టిప్పర్ లారీల వల్ల గ్రామీణ ఆర్ అండ్ బి రహదారులు తీవ్రంగా దెబ్బతింటున్నాయని జనసేన పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేనపార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావ్ ఆందోళన వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా అధికలోడ్లతో వెళ్తున్న టిప్పర్ లారీల పై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం గూడూరు రవాణా శాఖ అధికారికి కిషోర్ కి జనసేన నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తీగల చంద్రశేఖర్ రావ్ మాట్లాడుతూ వెందోడు, భువనగిరిపాలెం ప్రాంతాల్లోని క్వారీలు, క్రషర్ల నుంచి కొండాగుంట, వెంకటేశ్వరపల్లి, కాంద్ర, పారిచెర్ల, గాంధీనగర్ మీదుగా కుందకూరు, సైదాపురం ప్రాంతాల్లోనీ క్వారీ, క్రషర్లు నుంచి గొల్లపల్లి, కొమ్మనేటూరు, తిప్పవరపాడు, చెన్నూరు గ్రామాల మీదుగా నిబంధనలకు విరుద్ధంగా అధిక లోడ్లు, మితిమీరిన వేగంతో టిప్పర్లు తిరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ వాహనాలు పరిమితికి మించి లోడ్లు మోసుకెళ్లడం వల్ల రహదారులు గుంతలు పడటం, పగుళ్లు ఏర్పడటం జరుగుతోందని తెలిపారు. టిప్పర్లపై రక్షణ నెట్‌లు ఏర్పాటుచేయకపోవడంతో పాటుగా వేగంగా వెళ్తుండడంతో కంకర రాళ్లు రోడ్లపై పడిపడి ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా తక్షణమే ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, అధిక లోడ్ వాహనాల రాకపోకలను నియంత్రించాలని అధికారులను కోరారు. అందుకు స్పందించిన ఆర్‌టిఓ కిషోర్ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న టిప్పర్ లపై చర్యలు తీసుకోవాలని బ్రేక్ ఇన్స్పెక్టర్లు సునీల్, శాంతిలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జనసేన పిఓసి కె. మోహన్, పట్టణ, మండల జనసేన నాయకులు గుంటమడుగు నవీన్ రాజు, ఉప్పు సాయి కిరణ్, పారిచెర్ల శ్రీనివాసులు, అనిల్, లతీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై వైసీపీ నిరసన

– క్లోక్ సెంటర్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీ

– ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించిన ఎమ్మెల్సీ మెరిగ మురళి




**గూడూరు, మే 19, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ ధరలను నిరంతరం పెంచుతూ ప్రజలపై భారం మోపుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా మేరిగ మురళీధర్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న సీ.ఈ.సీ సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, ఎస్.ఇ.సి సభ్యులు కొడవలూరు భక్తవత్సల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంధన ధరల పెంపుతో సామాన్య ప్రజలు, రైతులు, చిన్న వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పెరిగిన ధరలను తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి. ఇంధనాలపై రాష్ట్ర ప్రభుత్వం విధిస్తున్న అదనపు పన్నులను పునఃసమీక్షించాలి. ఆభారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలన్నారు. అలాగే ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. రైతులు, ఆటో కార్మికులు, రవాణా రంగ కార్మికులకు ప్రత్యేక ఉపశమనం కల్పించాలని. ధరల పెరుగుదల వల్ల సామాన్య ప్రజలపై పడుతున్న భారాన్ని తగ్గించే చర్యలు చేపట్టాలన్నారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి పెంచిన ధరలను వెనక్కి తీసుకోవాలని మేం డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో ప్రజల తరపున మరింత విస్తృత స్థాయిలో ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ నాయకులు ,జిల్లా నాయకులు, అన్ని మండలాల అధ్యక్షులు, గూడూరు నియోజకవర్గం అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఆదర్శ నేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందర య్యగూడూరు తహసీల్దార్ ఆర్.వి.ప్రసాద్



**గూడూరు, మే 19, ప్రభాతవార్త :** గూడూరు పట్టణంలో దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుంద రయ్య 41వ వర్ధంతి సందర్భంగా సీ.పీ.ఎం పార్టీ శాఖ ఆధ్వర్యంలో మంగావారం కామ్రేడ్ జక్కా వెంకయ్య శ్రామిక నగర్, పుచ్చలపల్లి సుందరయ్య కాలనీ, వాటర్ ట్యాంక్ సెంటర్, పాత బస్టాండ్ లోని టవర్ క్లాక్ సెంటర్ తదితర ప్రాంతాల్లో మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు చేసి, కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నాయకులు ప్రజలు సానుభూతిపరులు, ఘనంగా నివాళులు అర్పించారు. గూడూరు టవర్ క్లాక్ సెంటర్ వద్ద గూడూరు తహసీల్దార్ ఆర్.వి.ప్రసాద్, సబ్ రిజిస్ట్రార్లు నంద కిషోర్, శ్రీనివాసులు, కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం తహసీల్దార్ ఆర్.వి.ప్రసాద్, మాట్లాడుతూ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య నెల్లూరు జిల్లా విడలూరు మండలం అలగాను పాడు గ్రామంలో సంపన్నుల కుటుంబంలో జన్మించి తన సొంత గ్రామంలోనే, కూలీల కోసం, కూలీల రేట్లు పెంచుకోవడం కోసం ఉద్యమం చేసి వ్యవసాయ కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసి అదే సంఘం వ్యవసాయ కార్మిక సంఘంగా భారతదేశ వ్యాప్తంగా ఏర్పడి కూలీల పోరాటాలకి, భూ పోరాటాలకి నిలయంగా మారిందని కొనియాడారు. మారుమూల గ్రామంలో పుట్టిన పుచ్చలపల్లి సుందరయ్య జాతీయ స్థాయిలో నాయకుడుగా ఎదిగి, పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుడుగా గుర్తింపు పొందారు అన్నారు. అనంతరం సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి జోగి.శివకుమార్ మాట్లాడుతూ పార్లమెంట్‌కి సైకిల్‌లో పోయినటువంటి మొట్టమొదటి వ్యక్తిగాను, దక్షిణ భారతదేశ ఉద్యమ నిర్మాత గాను గుర్తింపు తెచ్చుకున్న ఏకైక నాయకుడు మన పుచ్చలపల్లి సుందరయ్య అని పేర్కొన్నారు. నిజాయితీగా, నిత్యం దళిత, రైతు, వ్యవసాయ, కార్మికులు, విద్యార్థి, ఉద్యోగులు, మహిళల హక్కుల, కోసం పోరాడి అందరికీ మార్గదర్శకంగా నిలిచిన మన సుందరయ్య ఆయనే పుచ్చలపల్లి సుందరయ్య అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.వెంకటరామిరెడ్డి, పామంజి మణి, కె.వి.పి.ఎస్ నాయకులు అడపాల ప్రసాద్, ఎంబేటి చంద్రయ్య, సి.ఐ.టి.యు ప్రధాన కార్యదర్శి బి.వి.రమణయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పుట్టా శంకరయ్య, గండి కోట మధు, ఎస్డి రఫీ, నారాయణ, మనమ్మ, నరసింహులు, జానీ, జిలానీ, బి. చంద్రయ్య, వెంకట రావు, ఆటో సంఘం నాయకులు లక్ష్మయ్య, రమేష్, భాష, గోపి, డేవిడ్, చెన్నూరు శాఖ నాయకులు ఆర్ శ్రీనివాసులు కార్యదర్శి గుర్రం రమణయ్య, కమిటీ సభ్యులు నారే వెంకటప్పయ్య, ఎస్కే హారును భాష, గంటా వెంకటేశ్వర్లు, తాడి చిరంజీవి, గద్దం వెంకటేశ్వర్లు, ఎస్కే చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు సమాజ నిర్మాణానికి వెన్నుముక

### : జిల్లా గ్రందాలయ చైర్మన్ మేకపాటి శాంతకుమారి



**సంగం మే 19 ప్రభాతవార్త** జిల్లా గ్రంధాలయ చైర్మన్ మేకపాటి శాంతకుమారి మండలంలోని అన్నా రెడ్డి పాళెం,గ్రంధాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు గ్రంధాలయంలో అందు బాటులో ఉన్న మౌళిక వసతులు సదుపాయాలు పుస్తకాల నిర్వహణ, సిబ్బంది పనితీరు సమీక్షించారు. యువత గ్రంధాలయాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రతి రోజు గ్రంధాలయాలకు రావాలని ఆమె సూచించారు. అన్నారెడ్డిపాళెం గ్రంధాలయంలో ఉన్న సమస్యలు స్ధానిక అధికారులతో చర్చించి నెలరోజుల్లో సమస్యలు పరిష్కరిస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బాణా శ్రీనివాసులురెడ్డి ,అన్నారెడ్డిపాళెం నాయకులు మెట్టు విజయ్‌కృష్ణారెడ్డి, జనసేన సంగం మండలం సీనియర్ నాయకులు హేమసాగర్, దేగల నిరంజన్, పలువురు టిడిపినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా రావూస్ పిజీ కళాశాల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**నెల్లూరు, మే 19, ప్రభాతవార్త–విద్య :** నగరంలోని స్ధానిక రావూస్ పిజీ కళాశాలలో ఎంబిఏ,ఎంసిఏ,ఎమ్మెస్సీ, విద్యార్ధుల గ్రాడ్యుయేషన్‌డే వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్యఅతిధులుగా విద్యా సంస్థల డైరెక్టర్ వై.శివసంకేత్,సిఈఓ ఎన్.శివారెడలుపాల్గొని జ్యోతి ప్రజ్వలనగావించి కార్యక్రమాన్నిప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ శివసంకేత్ మాట్లాడుతు విద్యార్ధులు క్రమశిక్షణతో రాణించి ఉన్నత శికరాలకు చేరుకోవాలని, తద్వా రా సమాజానికి, విద్యాసంస్ధలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్ధు లు విద్యతో పాటూ వ్యక్తిగత నైపుణ్యంపై పట్టు సాధించాలన్నారు. రానున్న రోజు ల్లో వ్యక్తిగత నైపుణ్యానికి మంచి ఆదరణ లబిస్తుందని, ఉపాది అవకాశాలు కూడా మెండుగా ఉంటాయన్నారు. సిఈఓ శివారెడ్డి మాట్లాడుతు తమ విద్యాసంస్ధల్లో చదివే ప్రతి విద్యార్ధిని ఉద్యోగిగా మార్చా లన్నదే తమ అభిమతమని అందరూ ఉపాధి అవకాశాలు పొందేందుకు అనేకసంస్థలతో ఒప్పందాలు చేసుకుంటున్నా మన్నారు. ఇప్పటికే వందలమంది విద్యా ర్ధులకు ఉపాధి అవకాశాలు కల్పించటం జరిగిందన్నారు. అనంతరం విద్యార్ధులకు ప్రశంశా పత్రాలను అందజేశారు. విద్యార్ధులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి. కళాశాలడీన్ పి.సుందర్, పిజీప్రిన్సిపాల్ నాగేశ్వరరావు,ప్రశాంతి, సురేష్, మక్బూల్ ,షరీఫ్,అద్యాపకులు,అద్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## ఇన్‌ఫ్లమేటరీ బవెల్ డిసీజ్(ఐబీడీ) కేసుల పెరుగుదలను ఎదుర్కొనేందుకు

### ముందస్తు నిర్ధారణ, జీవనశైలి అవగాహన అత్యంత కీలకం
### - మెడికవర్ నిపుణులు



**నెల్లూరు, మే 19, ప్రభాతవార్త– వైద్యం** ప్రతి సంవత్సరం మే 19న నిర్వహించే ప్రపంచ ఇన్‌ఫ్లమేటరీ బవెల్ డిసీజ్ దినోత్సవం సందర్భం గా, మెడికవర్ హాస్పిటల్స్ నెల్లూరు గ్యాస్ట్రో ఎంటరాలజీ నిపుణులు ఐబీడీ వ్యాధులపై ముందస్తునిర్ధారణ, ప్రజ ల్లో అవగాహన, సమయాను కూలంగా నిపుణుల వైద్యం అందు బాటులో ఉండాల్సిన అవసరాన్ని స్పష్టంచేశారు. ఈ ఏడాది గ్లోబల్ థీమ్ ఐబీడీ హ్యాస్ నో బోర్డర్ - యాక్స్‌స్ టూ ఐబీడీ కేర్ ద్వారా భౌగోళిక, ఆర్ధిక పరిమితులు లేకుండా ప్రతి రోగికి నాణ్యమైన వైద్యం అందించాల్సిన అవసరాన్ని ప్రపంచ వ్యాప్తంగా గుర్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ కొత్తపల్లి సాయి కృష్ణ కన్సల్టెంట్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్, మెడికవర్ హాస్పిటల్స్, నెల్లూరు ఇన్‌ఫ్లమేటరీ బవెల్ డిసీజ్‌లో ముఖ్యంగా అల్సరేటివ్ కొలైటిస్, క్రోన్స్ డిసీజ్ కేసులు భారతదేశంలో ముఖ్యంగా పట్టణ ప్రాంతాలు, 20 నుండి 40 సంవత్సరాల మధ్య వయస్సు గల యువతలో వేగంగా పెరుగుతున్నాయని తెలిపారు. గతంలో భారత్‌లో అరుదుగా కనిపించిన ఈవ్యాధులు, ప్రస్తుతం మారుతున్న ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ తగ్గిపోవడం, ఒత్తిడి పర్యావరణ కాలుష్యం, అధిక యాంటీబయోటిక్ వినియోగం, గట్ మైక్రోబయోమ్ మార్పుల కారణంగా అధికమవుతున్నాయని చెప్పారు. నిపుణుల వివరాల ప్రకారం, ఆసియా దేశాల్లో వేగంగా పెరుగుతున్న ఐడీబీ భారాన్ని ఎదుర్కొంటున్న దేశాల్లో భారత్ ఒకటిగా నిలుస్తోంది. ప్రస్తుతం దేశంలో సుమారు 14 నుండి 16 లక్షల మంది వరకు ఏదో ఒక రకమైన ఇన్‌ఫ్లమేటరీ బవెల్ డిసీజ్‌తో బాధపడుతున్నారని అధ్యయనాలు సూచిస్తున్నాయి. భారత్‌లో క్రోన్స్ డిసీజ్ కంటే అల్సరేటివ్ కొలైటిస్ ఎక్కువగా కనిపిస్తోందని, మహిళలతో పోలిస్తే పురుషుల్లో స్వల్పంగా అధికంగా ఉన్నప్పటికీ ఈ వ్యాధి రెండు లింగాల వారిని దాదాపు సమానంగా ప్రభావితం చేస్తోందని వైద్యులు తెలిపారు. ముఖ్యంగా టీనేజర్లు, కాలేజీ విద్యార్ధులు, యువ ఉద్యోగుల్లో కూడా కేసులు పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోందన్నారు. డాక్టర్ కొత్తపల్లి సాయి కృష్ణ మాట్లాడుతూ భారతదేశంలో ఐబీడీ నిర్ధారణ ఆలస్యమవడం ప్రధాన సమస్యగా మారిందన్నారు. చాలా మంది రోగులు దీర్ఘకాలిక విరేచనాలు, కడుపునొప్పి, మలంలో రక్తం, బరువు తగ్గడం, అలసట, రక్తహీనత వంటి లక్షణాలనుసాధారణ గ్యాస్ సమస్యలు, ఆహార విషబాధ, ఫైల్స్ లేదా ఇర్రిటబుల్ బవెల్ సిండ్రోమ్‌గా భావించి నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. తరచుగా విరేచనాలు, కడుపు నొప్పి, మల విసర్జనపై అత్యవసరత వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదని హెచ్చరించారు. సకాలంలో చికిత్స తీసుకోకపోతే ఈ వ్యాధి రోగుల జీవన నాణ్యతను తీవ్రంగా దెబ్బతీస్తుందని అంతర్గత రక్తస్రావం, పేగు ఆవర్తనం, పోషకాహార లోపం, ఫిస్టులాలు, తీవ్రమైన డీహైడ్రేషన్, కొలొరెక్టల్ క్యాన్సర్ ప్రమాదం పెరిగే అవకాశముందని వైద్యులు తెలిపారు. అయితే ప్రస్తుతం బయోలాజిక్ థెరపీలు, టార్గెటెడ్ ఇమ్యునోథెరఫీ, ప్రిసిషన్ డయాగ్నస్టిక్స్, మినిమల్ ఇన్వేసివ్ ట్రీట్మెంట్స్, వ్యక్తిగత పోషకాహార మార్గదర్శకాల ద్వారా ఎక్కువ మంది రోగులు సాధారణ జీవితాన్ని విజయవంతంగా కొనసాగించగలుగుతున్నారని పేర్కొన్నారు. ఐబీడీ నియంత్రణలో జీవనశైలి కీలక పాత్ర పోసిస్తుందని నిపుణులు వివరించారు. పరిశుభ్రత పాటించడం, సమతుల ఆహారం తీసుకోవడం, ప్రాసెస్డ్ ఫుడ్ తగ్గించడం, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండడం, ఒత్తిడిని నియంత్రించడం తగినంత నిద్ర, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధి తీవ్రతను గణనీయంగా తగ్గించవ్చున్నారు. మెడికవర్ హాస్పిటల్స్ నిపుణులు ప్రజలకు పునరావృతమయ్యే జీర్ణ సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దని, ప్రారంభ దశలోనే గ్యాస్ట్రోఎం టరాలజిస్టులను సంప్రదించి సరైన చికిత్స తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఎంపీ విపిఆర్ కు బీచ్ కబడ్డీ అసోషియేషన్ ఘన సత్కారం

### జాతీయ స్థాయిలో బీచ్ కబడ్డీ క్రీడాకారులు రాణించాలని ఎంపీ వేమిరెడ్డి

### అవకాశాలు అందిపుచ్చుకొని విజయం వైపు అడుగులు వేయాలి



**నెల్లూరు, మే 19, ప్రభాతవార్త– వైద్యం** జిల్లా కబడ్డీ,చెడుగుడు అసోషియేషన్ వారు నెల్లూరు పార్ల మెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని మంగళవారం నెల్లూరు లోని వారి క్యాంపు కార్యాలయంలో ఘనంగా సత్కరించి మెమెంటో అందజేశారు.. ఈనెల 7నుండి 10 వతేదీ వరకు 13వ ఆంధ్ర రాష్ట్ర అంతర్ జిల్లా యువత ,మహిళలు బీచ్ కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీలు జిల్లా కబడ్డీ,చెడుగుడు అసోషియేషన్ వారు సంగం మండలం దువ్వూరులో వేడుకగా నిర్వహించారు.. బీచ్ కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆర్ధికంగా ఐదు లక్షల రూపాయల నగదు ప్రోత్సాహం అందించడం తోపాటు పూర్తి సహయ సహకరాలు అందజేసి ,క్రీడాకారులలో క్రీడా స్పూర్తిని పెంపొందించడం పట్ల వారు కృతజ్ఞత చాటుకున్నారు.అసోషియేషన్ వారు ఎంపీని ఆత్మీయంగా సన్మానించారు. ఎంపీ వేమిరెడ్డి బీచ్ కబడ్డీ క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో మాత్రమే కాకుండా, జాతీయ స్థాయిలో కూడా రాణించాలని, అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన ప్రదర్శన చేసి మన జిల్లా, మన రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అవకాశాలు అందిపుచ్చుకొని విజయం వైపు అడుగులు వేయాలన్నారు..ఎంపీని సన్మానించిన వారిలో అసోషియేషన్ సభ్యులు గంటా సతీష్ బాబు, హరీష్ బాబు ,క్రీడాకారులు పాల్గొన్నారు..

## గ్రంధాలయానికి రూ.20వేలు విరాళంగా అందజేసిన రిటైర్డ్ ఉద్యోగి సుశీలమ్మ

### - అభినందించిన జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్‌పర్సన్ మేకపాటి శాంతికుమారి



**నెల్లూరు, మే 19, ప్రభాతవార్త– వైద్యం** నెల్లూరు జిల్లాలోని ముత్తుకూరు లైబ్రేరియన్‌గా పని చేస్తున్న సుశీలమ్మ పదవి విరమణ పొందారు. గ్రంధాలయ అభివృద్ధికి తమ వంతు సహకారంగా రూ.20 వేలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రంధాలయ సిబ్బందితో కలిసి వారికి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేసిన నెల్లూరు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్‌పర్సన్ మేకపాటి శాంతికుమారి. గ్రంధాలయ అభివృద్ధిలో క్రియాశీల పాత్ర ఉద్యోగస్తులదని వాళ్లకు ఎప్పుడూ నేను అండగా ఉంటానని చైర్‌పర్సన్ తెలియ జేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగి సుశీలమ్మ మాట్లాడుతూ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్‌పర్సన్‌గాబాధ్యతలు చేపట్టినప్పటి నుండి జిల్లా గ్రంధాలయ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. మేకపాటి శాంతికుమారి అని, వారు చేస్తున్న కృషికి ఇన్ని సంవత్సరాల పాటు గ్రంధాలయ సంస్థలో పని చేసిన ఉద్యోగిగా నా పదవి విరమణ అనంతరం నా వంతు సహకారం అందించాలని రూ.20వేలు విరాళంగా ఇవ్వడం జరిగిందని, శాంతికుమారి చైర్‌పర్సన్ గా ఉన్న సమయంలోనే ఈ జిల్లా గ్రంధాలయ సంస్థ మరింత అభివృద్ధి చెందుతుందని ఆశీస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయం సెక్రటరీ కుమార్ రాజ, గ్రంధాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మత్స్యకార కుటుంబంతో సిఎం చంద్రబాబు భోజనం



**కావలి, మే 19 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం తుమ్మలపెంట గ్రామానికి మంగళవారం ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు మత్స్యకార భోరోసా కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా స్ధానిక చేపల మార్కెట్‌ను సందర్శన అనంతరం మత్స్యకారుడు తానంగారి బాబు ఆహ్వానం మేరకు సిఎం వారి ఇంటికి వెళ్ళడంజరిగింది. సిఎం మార్కెట్‌లో చేపలను కొనుగోలు చేసి తీసకుని వెళ్లారు. తానంగారి బాబు సతీమణి వెంకమ్మ సిఎం తెచ్చిన చేపలను ఇంటిలో వండి వెంకమ్మ చేపల పులుసు కూర వండే విధానాన్ని కూడా గమనించారు. అనంతరం కొద్దిసేపు గరిటను తిప్పారు. వెంకమ్మ కుమార్తె బిడ్డకు జన్మనివ్వడంతో ఆమె తోకూడా మాట్లాడి తల్లిబిడ్డ బాగోగులుపై ఆరా తీశారు. వారి కుటుంబ సభ్యులతో కలసి నేలపై కూర్చోని భోజనం చేశారు. ముఖ్యమంత్రి స్వయంగా కుటుంబసభ్యులకు చేపల పులుసును వడ్డించారు. అనంతరం చంద్రబాబుతో పోటోదిగారు. ముఖ్యమంత్రి ఇంటికి రావడంతో తానంగారి బాబు కుటుంబసభ్యులు దన్యవాదాలు సిఎంకు తెలిపారు.

## గ్రంథాలయాలు ప్రజలకు చేరువయ్యేలా ప్రత్యేక దృష్టి

### : గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ శాంతికుమారి





**కోవూరు, మే19 ప్రభాతవార్త :** జిల్లాలోని గ్రంథాలయాలను ప్రజలకు మరింత చేరువయ్యేలా ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ శాంతికుమారి తెలిపారు. కోవూరులోని పచ్చిపాల శంకర్‌రెడ్డి శాఖా గ్రంథాలయాన్ని మంగళవారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె గ్రంథాలయంలోని రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానంగా మూడు విషయాలపైనే జిల్లా పర్యటన చేస్తున్నామన్నారు. ముఖ్యంగా ప్రజలకు గ్రంథాలయాలు ఉపయోగపడుతున్నాయా లేదా మౌలిక సదుపాయాలు ఏ విధంగా ఉన్నాయి.. సిబ్బంది పనితీరు ఎలా ఉంది.. విద్యార్థులకు మరింత చేరువయ్యేలా గ్రంథాలయాలు ఉండాలన్నదే ప్రధాన ధ్యేయమన్నారు. ఈ దిశగా ఇప్పటికే జిల్లాలో ఉన్న గ్రంథాలయాలను పరిశీలన చేయడం మూసివేసి ఉన్న వాటిని కూడా తెరిపించేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రజలు కూడా గ్రంథాలయాల్లో భాగస్వాములు కావాలి.. సెస్ వసూళ్లు ఆశించిన మేర రాకపోవడంతో గ్రంథాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు కూడా ఆశించిన మేర జీతాలు ఇవ్వలేకపోతున్నామన్నారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రంథాలయాల్లో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా వేసవి విజ్ఞాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిని వారు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవలన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ బిడ్డలను గ్రంథాలయాలకు పంపే అలవాటు చేయాలన్నారు. దీని వలన విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి రావడమే కాకుండా వారి మేధస్సు మెరుగుపడుతుందన్నారు

**గ్రంథ పఠనం అనేది ఒక అలవాటుగా చేసుకోవాలి** గ్రంథ పఠనం అనేది ఒక అలవాటుగా చేసుకోవా లన్నారు. గ్రంథాలయాలు ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ప్రత్యేక ప్రణాళికలు కూడా రూపొంది స్తున్నామన్నారు. కొన్ని చోట్ల సిబ్బంది కొరత ఉన్నా వారు అంకితభావంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కోవూరు లైబ్రేరియన్ సురేంద్రరెడ్డి యల్లాయపాలెం, కోవూరు రెండు చోట్ల పనిచేస్తూ పాఠకుల మనస్సులను గెలుచుకున్నారని ఇందుకు సురేంద్రరెడ్డిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ప్రస్తుతం పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, వాటర్ బాటిళ్లు, ఇతర సదుపాయాలను జిల్లా గ్రంథాలయంలో కల్పించేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. వీటిని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆశయాలకు అనుగుణంగా జిల్లాలోని గ్రంథాలయాలను తీర్చిదిద్దాలన్నదే తమ ప్రధాన ఆశయమన్నారు. ఈ సందర్భంగా ఆమె పాఠకులతోనూ, చిన్నారులతోనూ ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్‌ను లైబ్రేరియన్ సురేంద్రరెడ్డి శాలువాతో సత్కరించారు. అంతకుముందు ఆమె గ్రంథాలయంలో సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాఠకులు సత్యనారాయణ, మాజీ గ్రంథాలయ ఉద్యోగి శంకరయ్య, ఉపాధ్యాయులు రంగారెడ్డి, శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

## వైసీపీ హయాంలోనే ఎస్సీలపై దౌర్జన్యాలు

### మీడియా సమావేశంలో కోవూరు ఎస్సీ సెల్ నాయకులు



**కోవూరు, మే 19, ప్రభాతవార్త :** గత వైసీపీ పాలనలో దళితులపై దమనకాండలు జరిగాయని కోవూరు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ముసలి సుధాకర్ అన్నారు... మంగళవారం నెల్లూరు నగరం లోనిఎ మ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకుల తో కలసి మీడియా సమావేశం నిర్వహించారు...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సూచనలతో నాటి వైయస్సార్సీపీ పాలనలో దళిత సమాజానికి జరిగిన అన్యాయాలను గుర్తు చేసుకోవడానికి, బాధిత కుటుంబాలకు అండగా నిలబడటానికి ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు..2022 ఇదే రోజు 2022 మే 19న అన్యాయంగా హత్యకు గురైన డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం ఘటనతోపాటు 2021లో మే 21న ప్రశ్నించిన పాపానికి ప్రాణాలు కోల్పోయిన డాక్టర్ కె.సుధాకర్ విషాదకర ఘటన గుర్తుకు వస్తున్నాయన్నారు..ఈ రెండు దుర్ఘటనలతో వైయస్సార్సీపీ పాలనలో దళితులపై అరాచకాలు, ప్రశ్నించే గొంతులను అణగదొక్కే ప్రయత్నాలు ఏ స్థాయిలో జరిగాయో అర్థమవుతుందన్నారు ..కాకినాడకు చెందిన దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యం అప్పటి వైయస్సార్సీపీ ఎమ్మెల్సీ అనంతబాబు వద్ద డ్రైవర్‌ను హత్యచేసి డోర్ డెలివరి ఘటన ఇప్పటికీ దళితుల మనసు కలచి వేస్తోం దన్నారు..అప్పటి వైయస్సార్సీపీ ప్రభుత్వం ఆయనపై ఎలాంటి పార్టీ పరమైన చర్యలు తీసుకోకపోగా, బాధిత కుటుంబాన్ని కనీసం పరామర్శించలేదన్నారు.. ఇదేనా వైయస్సార్సీపీ చెప్పే దళిత సంక్షేమం అసలు స్వరూపం అన్నారు..అయితే నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయిడు నాయ కత్వంలో కూటమి ప్రభుత్వం కేసు పునఃపరిశీలన దిశగా చర్యలు ప్రారంభించిందన్నారు. న్యాయం కొంత ఆలస్యంగా జరగవచ్చేమో కానీ కచ్చితంగా అన్యాయం మాత్రం జరగదన్నారు..డాక్టర్ సుధాకర్ మాస్క్ అడిగిన నేరానికి ఉద్యోగం పోగొట్టుకున్నాడని,నడిరోడ్డుపై అవమానానికి గురై, చివరకుప్రాణాలు కోల్పోయాడన్నారు.
ప్రజాస్వామ్యంలో ఇలా జరుగుతుందా? వైసీపీ దళిత సంక్షేమం ఇదేనా అని ప్రశ్నించారు. వైసీపీ హయాంలో హయాంలో నేరస్తులు పదవులు అనుభవించ బట్టే దళితులు దగా పడ్డారన్నారన్నారు.దళిత సంక్షేమం కోసం చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన పలు ఎస్సీ సంక్షేమ పథకాలను వైయస్సార్సీపీ ప్రభు త్వం నిర్వీర్యం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మార్పు ప్రారంభమైందన్నారు.. ఎస్సీ సంక్షేమా నికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారన్నారు. దళిత యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు కూటమి ప్రభుత్వం అందజేయనుందన్నారు..దళితుల ఆత్మగౌరవం, భద్రత, హ క్కులు కాపాడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు . దళితులంటే బానిసలు కాదని సమాజంలో బాగస్వాములని నమ్మేది తెలుగుదేశం పార్టీ అని అన్నారు..కోవూరు నియోజకవర్గంలో గత వైసీపీ పాలనలో దళుతులపై దాడులు జరిగితే నేడు దళుతులకుస్వేచ్ఛా వాతావరణం దక్కిందన్నారు.ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ,ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిల్లి కోవూరు నియోజకవర్గంలో దళిత వాడలను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు..కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గ ఎస్సీ సెల్‌నాయకులు ప్రత్యూషా ,తిరి పా లు,చెరుకూరు మహేష్,కరకట మల్లిఖార్జున,తువ్వర ప్రవీన్ కుమార్,బులోకం విజయ్కుమార్,దారా విజయ్ బాబు ,ఇంటూరి విజయ్ కుమార్, బొమ్ము మురళి, దగ్గు కార్తీక్, పంది సీనయ్య తదుతరులు పాల్గొన్నారు..

## ఎమ్మెల్యేని అభినందించిన సిఎం చంద్రబాబు



**కావలి, మే 19 ప్రభాతవార్త :** కావలి నియోజకవర్గం కావలి రూరల్ మండలం తుమ్మలపెంట గ్రామంలో పార్టీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. నియోజకవర్గంలో పార్టీబలోపేతం,కార్యకర్తల సమన్వయంతో పార్టీపై పెరుగుతున్న ఆదరణపై సిఎం సంతృప్తి వ్యక్తంచేశారు. ఈసందర్భంగా కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన చంద్రబాబునాయుడు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా నియోజకవర్గంలో గత ఎన్నికల కంటే మరింత మెజార్టీతో క్రిష్ణారెడ్డి గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలతో ఎమ్మెల్యేకు ఉన్న అనుబంధం, నిరంతరం ప్రజల్లో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయడం వల్ల ఈ స్థాయిలో ఆదరణ వస్తొందని తెలిపారు. కావలి నియోజకవర్గంలో టిడిపి మరింత బలోపేతం అవుతోందని ప్రజా మద్దతుతో రాబోయే రోజుల్లో పార్టీకి మరింత విజయాలు సాధ్యమవుతాయని నాయకులు పేర్కొన్నారు.

## సీఎం పర్యటన విజయవంతం చేసిన అందరికి అభినందనలు

### - జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు కలెక్టరేట్, మే 19, ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనను విజయవంతంగా నిర్వహించిన ప్రజాప్రతినిధులు, జిల్లా అధికార యంత్రాంగం, పోలీసు విభాగం సిబ్బంది, మీడియా ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయడంతో ఎటువంటి లోటుపాట్లు లేకుండా ముఖ్యమంత్రి తుమ్మలపెంట పర్యటన సజావుగా పూర్తయిందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను విస్తృతంగా చేరవేయడంలో మీడియా కీలక పాత్ర పోషించిందని ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇదే ఉత్సాహం, నిబద్ధతతో భవిష్యత్‌లో కూడా అత్యంత ప్రముఖులు, ప్రముఖుల పర్యటనలను, ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు.

## పదోతరగతి లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్ధులకు

### జక్కా వెంకయ్య, పార్వతమ్మ మెమోరియల్ ట్రస్టు ద్వారా నగదు అందజేత

### ట్రస్టును అభినందించిన ఎమ్మెల్యే వేమిరెడ్డిప్రశాంతిరెడ్డి



**బుచ్చి మే 19 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని దామరమడుగు గ్రామంలోని హైస్కూల్ పదోతరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్ధిని, విద్యార్ధులకు జక్కా వెంకయ్య ,పార్వతమ్మ మెమోరియల్ ట్రస్టు ద్వారా నగదు ప్రోత్సహం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు విద్యార్ధులను ప్రోత్సహిస్తు ఇటువంటి వాటిని ఇవ్వడం అభినందనీయమని అన్నారు. స్వర్గయ పెద వెంకటయ్య జ్ఞాపకార్ధం సుంకు ఆదినారాయణ, ఆయన మనమడు సూరా జగదీప్‌శ్రీతు ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. పదోతరగతిలో 5 వందలు పైన మార్కులు సాధించిన పదిమంది విద్యార్ధులకు ఒక్కొక్కరికి 6 వేలు వంతున ప్రైజ్ మనీ ఇవ్వడం జరిగిందని అన్నారు.మిగిలన 45 మందికి కూడా నగదు బహుమతి ఇవ్వడం జరిందని తెలిపారు.ఇలా విద్యార్ధులను ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా దాత ఆదినారాయణరెడ్డిని ఎమ్మెల్యే అభినందించారు.విపిఆర్ స్కూల్ ద్వారా విపిఆర్ పౌండేషన్ ఎంతోమంది పేద పిల్లలకు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు,ప్రధానోపాధ్యాయులు ఒ వెంకటేశ్వరరావు, రూరల్ అద్య క్షులు బెజవాడ జగదీష్, చేనేత శాఖ డైరక్టర్ శేషయ్య,ఉపాధ్యాయులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్ నగర్‌లో కుళాయిలు ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

### : ప్రతి ఇంటికి కుళాయి ఇస్తామని హామి



**బుచ్చి మే 19 ప్రభాతవార్త** ఎన్‌టిఆర్ నగర్ కాలనీ (జగనన్న) కాలనీ దామరమడుగులో 5 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేస్తే గత ప్రభుత్వం ఈ కాలనీకి కనీసం మంచి నీళ్ళు కూడా ఇవ్వలేదని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి విమర్శించారు. దామరమడుగులోని ఎన్‌టిఆర్ కాలనీలో ఆమె మంగళవారం కుళాయి ప్రారంబించి ప్రజలకు త్రాగునీటి వసతి కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఈకాలనీ 315 మందికి కేటాయిస్తే కేవలం 100 మంది మాత్రమే ఉన్నారని వారికి కూడా సరైన వసతులు కల్పించలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 11 లక్షల 25 వేలతో పైపులైన్ త్రాగునీటి కుళాయిలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మరో 6 లక్షలు కేటాయించి ప్రతి ఇంటికి కుళాయి ఇస్తామని ఆమె హామి ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదల పక్షపాతి అని ఆమె ప్రశంసించారు. రానున్న రోజులలో ఇళ్ల లేని ప్రతి పేదవారికి ఇళ్ళస్ధలం ఇళ్ళు ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈకాలనీలో బోరు వేసుకునేందుకు ఖరిముల్లా బాయి స్ధలం ఇవ్వడం అభినందనీయమని అన్నారు. కోడూరు కమలాకర్‌రెడ్డి ,చైర్‌పర్సన్ మెర్ల సుప్రజామురళీ, బుచ్చిరెడ్డిపాళెం రూరల్ బ్యాంకు చైర్మన్ ఏటూరు శివరామకృష్ణారెడ్డి , చేనేత శాఖ డైరక్టర్ శేషయ్య,రూరల్ అద్యక్షులు బెజ వాడ జగదీష్, ఎంపిడిఒ రంతుల్లయ్య, సచివాలయం సిబ్బంది, పలువురు టిడిపినాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి



**బుచ్చి మే 19 ప్రభాతవార్త** స్వర్గీయ కామ్రేడ్ పుచ్చ లపల్లి సుందరయ్య 41 వ వర్ధంతిని సిపిఎం నాయ కులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు పేద బడుగు బలహీన వర్గాలకోసం అలుపెరగని పోరాటాలు చేశారని వారు కొనియాడారు.నేటి తరానికి ఆయన స్పూర్తి అని అన్నారు.సిపిఎం నాయకులు జొన్నలగడ్డ వెంకమరాజు, సిఐటియు నాయకులు చల్లకొలు సుమల్లికార్జున, పోతంశెట్టి శ్రీనివా సులు,షేక్ జానీబాషా, దత్తశ్రీకోటయ్య,పడవల సుబ్రమణ్యం,జొన్నవాడ రమణయ్య, సిఐటియు నాయకులు దాసరిరాధాకృష్ణయ్య, శివవెంకి, కామయ్య,రమేష్, బాలయ్య,రాజా రాం,సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. పెట్రోల్ డీజల్ ధరలు తగ్గించాలంటు నిరసన వ్యక్తం చేశారు.

## మాజీ మంత్రి నల్లపరెడ్డితో జిల్లా అధ్యక్షుడు కాకాణి భేటీ



**కోవూరు, మే 19 ప్రభాతవార్త :** మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర పీఏసీ సభ్యుడు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని మంగళవారం నెల్లూరులోని వారి నివాసంలో మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ భేటీలో ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో రానురాను నమ్మకం పోతుందన్నారు. అదేవిధంగా ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై మరింత అవగాహన కల్పించేలా దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వీరి చలపతిరావు, బుచ్చి రూరల్ మండల అధ్యక్షుడు చెర్లో సతీష్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## సీఎం చంద్రబాబుకు బీద రవిచంద్రఘన స్వాగతం



**నెల్లూరు, మే 19, ప్రభాతవార్త– వైద్యం** మత్స్యకారుల సేవలో పథకం అమలులో భాగంగా మత్స్యకా రులకు చెక్కులు పంపిణీ చేసేందుకు, కావలి నియోజకవర్గం తుమ్మలపెంట గ్రామానికి విచ్చేసిన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి స్వాగతం పలికిన టీడీపీ జిల్లా అధ్యక్షుడు, శాసన మండలి సభ్యులు బీద రవిచంద్ర.